జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
ఆదివారం 4-1-2026 పేజీలు : 14

## ఆరోగ్య అవగాహన కల్పించాలి

వైద్య పరీక్షలు నిర్వహించాలి

వైద్య ఆరోగ్య శాఖ సమీక్షలోఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

2



# మా ఇంటి ఇలవేల్పు కొండగట్టు అంజన్న

- కొండగట్టు లో ఏపి డిప్యుటీ సిఎం పవన్ కళ్యాణ్ పర్యటన
- కొండగట్టులో వాయుపుత్ర సదన్ ధర్మశాల నిర్మాణానికి శంకుస్థాపన
- రూ 35.19 కోట్లతో దీక్ష విరమణ మండపం మరియు 96 గదుల వసతి సముదాయానికి టిటిడి నిధులు
- ఆలయాలో ప్రత్యేక పూజలు నిర్వహించిన డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్







**మల్యాల,జనవరి 03, ప్రజా జ్యోతి:** మా ఇంటి ఇలవేల్పు కొండగట్టు ఆంజనేయస్వామి అని ఏపీ డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ అన్నారు. శనివారం జగిత్యాల జిల్లాలోని కొండగట్టు ఆంజనేయ స్వామిని ఏపి డిప్యుటీ సిఎం పవన్ కళ్యాణ్ దర్శించుకున్నారు. వీరితో పాటు టిటిడి బోర్డు చైర్మన్ బి.ఆర్ నాయుడు మరియు టి టి డి సభ్యులు పాల్గొన్నారు. మొదట హెలికాప్టర్ ద్వారా జేఎన్టీయూ కు చేరుకున్న పవన్ కళ్యాణ్ కు రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ వయోవృద్ధులు, వికలాంగులు మరియు ట్రాన్స్ జెండర్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఎండోమెంట్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మరియు స్థానిక ప్రజా ప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకోవడానికి వచ్చిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ఆలయ అధికారులు పూర్ణకుంభం తో స్వాగతం పలికి స్వామివారి దర్శనం, అర్చన, ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. స్వామివారిని దర్శించుకున్న పవన్ కళ్యాణ్ టిటిడి సహకారంతో రూ 35.19 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 35.19 కోట్లతో దీక్ష విరమణ మండపం మరియు 96 గదుల వసతి సముదాయానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏపి డిప్యుటీ సిఎం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ...ఆంజనేయ స్వామి తమ ఇంటి ఇలవేల్పు అని ఆయన దయతోనే తనకు పునర్జన్మ లభించిందని జనసేన అధినేత ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు.

మిగతా 14లో...

## పరిశుభ్రత పాటించకపోతే కఠిన చర్యలు తప్పవు

- కోరుట్లలో రెస్టారెంట్లు, టిఫిన్ సెంటర్లపై మున్సిపల్ మెరుపు దాడులు
- పరిశుభ్రత లేని హెూటళ్లకు జరిమానాలు

**కోరుట్ల,జనవరి 03 ప్రజాజ్యోతి:** కోరుట్ల పట్టణంలో ప్రజారోగ్య పరిరక్షణే లక్ష్యంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్ ఆదేశాల మేరకు రెస్టారెంట్లు, హెూటల్స్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించారు.



## ఎస్.ఐ.ఆర్ 2002 తో ఓటర్ల మ్యాప్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలి

ప్రత్యేక సమగ్ర సవరణ ఓటర్ జాబితాపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష : హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

5 లో..



# యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించడానికి కృషి

## సింగరేణి ఆర్జీవన్ జీఎం లలిత్ కుమార్

**గోదావరిఖని , జనవరి 3(ప్రజా జ్యోతి):** యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించడానికి సింగరేణి కృషి చేస్తుందని సంస్థ ఆర్జీవన్ జీఎం డి.లలిత్ కుమార్ తెలిపారు.ఎం.ఎస్.ఎం.ఇ సౌజన్యంతో సింగరేణి అర్జీ1 ఆధ్వర్యంలో యువతీ,యువకులకు ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్ 30మంది కంప్యుటర్ గ్రాఫిక్స్ డిజైనింగ్ 30 మందికి 45రోజుల పాటు ఇచ్చిన వృత్తి శిక్షణ పూర్తి అయింది.శనివారం గోదావరిఖని తిలక్ నగర్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు.ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ సింగరేణి ద్వార నిరుద్యోగ యువతీ,యువతులకు వివిధ రకాల వృత్తి విద్యలో శిక్షణ ఇస్తున్నామని,దీంతో అనేక మంది నిరుద్యోగ యువతకు ఉపాది లబిస్తుందన్నారు.ఇప్పుడున్న పోటి ప్రపంపంచంలో నేర్చుకున్న కోర్సుల ద్వారా అనేక ఉద్యోగ,ఉపాది అవకాశాలు పొందాలని జి.ఎం కోరారు.ఈ కార్యక్రమంలో యస్ఓటు.జియం



కే.చంద్రశేఖర్,పర్సనల్ మేనేజర్ ఎం.రవీందర్ రెడ్డి,దశరథం డిప్యూటి డైరెక్టర్ ఆఫ్ ఎంఎస్ఎంఇ,మస్తాన్ ఖాన్ ఎన్.జి.ఓ,ఏరియా ఇంజనీర్ కే.రామ్మోహన్,విటిసి మేనేజర్ పి.మాధవ రెడ్డి,మురళి కృష్ణ,యస్.డి.సి ఇంచార్జ్,సీనియర్ పిఒ లు శ్రావణ్ కుమార్,సిబ్బంది శేషు,రవీందర్రెడ్డి,ట్రేనర్స్ శ్రీనివాస్,హజిమలన్ ఖాన్,టేక్నిషియన్ యాకుబ్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బిఆర్ఎస్ , ఎంఐఎం ల “సిండికేట్

**కాంగ్రెస్, బి ఆర్ ఎస్ ల అండ చూసుకొని ఎంఐఎం పగటి కలలు**

**కార్పొరేషన్ పై కాషాయ జెండా ఎగరవేస్తాం**

**బిజెపి పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు**

**కరీంనగర్ టౌన్, జనవరి 3( ప్రజాజ్యోతి):** త్వరలో జరగబోయే కార్పొరేషన్ ఎన్నికల కోసం కాంగ్రెస్, బి ఆర్ ఎస్, ఎంఐఎంలు ఒకటయ్యాయని , కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ను కైవసం చేసుకోవాలనే ఆలోచనతో ఆ మూడు పార్టీలు లోపాయికారి ఒప్పందాల తో ముందుకు కొనసాగుతున్నాయని , నగరపాలక సంస్థను ఎంఐఎం చేతిలో పెట్టడానికి కాంగ్రెస్, బి ఆర్ ఎస్ లు రాజకీయాలు చేస్తున్నాయని బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు ఆరోపించారు.. శనివారం రోజున కొత్తపల్లీ బిజెపి ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఇట్టి సమావేశానికి బోయిన్పల్లి ప్రవీణ్ రావ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్పొరేషన్ ఎన్నిక కోసం బీజేపీ నేతలు అనుసరించాల్సిన విధానంపై ప్రవీణ్ రావు మార్గం నిర్దేశనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రజాకర్ వారసుల పార్టీ కాంగ్రెస్, బి ఆర్ ఎస్ లఅండ చూసుకొని కరీంనగర్ కార్పొరేషన్ కైవసం చేసుకుంటామని పగటి కలలు కంటుందని ఎద్దేవా చేశారు. దశాబ్ద కాలంగా కరీంనగర్లో ఎంఐ ఎం కొన్ని ప్రాంతాలకే పరిమితమైందని , అలాంటి పార్టీ నేడు కరీంనగర్ కార్పొరేషన్ను. కైవసం చేసుకుంటామని ప్రకటనలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. నాటి పాత మిత్రులు బి ఆర్ ఎస్, నేటి కొత్త మిత్రులు కాంగ్రెస్ తో కలిసి , లోపాయికారి కారి ఒప్పందాలతో కార్పొరేషన్ ఎన్నికల కు వెళ్లే ఆలోచనలో



ఎంఐఎం ఉందన్నారు. కరీంనగర్ పట్టణ ప్రజలు ఎంతో చైతన్యవంతులని , కాంగ్రెస్ , బిఆర్ఎస్ , ఎంఐఎంల రాజకీయ డ్రామాలను గమనిస్తున్నారని, ఎన్నికల్లో ఆ పార్టీలకు తగిన గుణపాఠం తప్పదని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. కరీంనగర్ అభివృద్ధి బిజెపితోనే సాధ్యమని, స్మార్ట్ సిటీతో కరీంనగర్ రూపురేఖలు మార్చిన ఘనత మోడీ ప్రభుత్వానికి దక్కుతుందని తెలిపారు. కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ చేసిన కృషి కారణంగా వందల కోట్ల నిధులతో కరీంనగర్ పట్టణ రూపురేఖలు మారాయన్నారు. కరీంనగర్ లో రామరాజ్య పాలన తెస్తాం. కరీంనగర్ బల్దియా పై కాషాయ జెండా ఎగరవేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# ఆరోగ్య అవగాహన కల్పించాలి వైద్య పరీక్షలు నిర్వహించాలి

## వైద్య ఆరోగ్య శాఖ సమీక్షలోఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జనవరి - 03 (ప్రజాజ్యోతి):** జిల్లాలోని ప్రజలకు ఆరోగ్య అవగాహన కల్పించాలని, వైద్య పరీక్షలు నిర్వహించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఇంచార్జి కలెక్టర్ శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ దవాఖానల్లో డెలివరీలు, టీబీ, కుష్టు తదితర కేసులపై క్షుణ్ణంగా చర్చించారు. జిల్లాలో ఎన్ని కేసులు నమోదు అయ్యాయి వారికి ఎలాంటి వైద్య సేవలు, మందులు అందిస్తున్నారో ఆరా తీశారు. టీబీ, కుష్టు నిర్ధారణకు కావాల్సిన కిట్లు, మందుల పై ఆరా తీశారు. టీబీ, కుష్టు వ్యాప్తితో కలిగే ఇబ్బందులు, ముందస్తు జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి, ఏరియా ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్లలో రోగ నిర్ధారణ పరీక్షలు చేయాలని ఆదేశించారు.జిల్లాలో ఎన్.సి.డీ స్క్రీనింగ్ ప్రక్రియ సకాలంలో



పూర్తి చేసి అవసరమైన వారికి చికిత్స అందించాలని, క్యాన్సర్ పరీక్షలు చేసి తదుపరి చికిత్స అందించాలన్నారు.సమావేశంలో జిల్లా వైద్య అధికారి రజిత, జీజీహెచ్ సూపరింటెండెంట్ ప్రవీణ్ కుమార్, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, ఈఈ పీఆర్ సుదర్శన్ రెడ్డి, ఇంచార్జి డీసీహెచ్ఎస్ రవీందర్, ప్రోగ్రామ్ ఆఫీసర్లు, వైద్యులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# చిన్న ఓదాలలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు పాలాభిషేకం



**మంథని, జనవరి 03 (ప్రజాజ్యోతి):** మంథని మండలంలోని చిన్న ఓదాల గ్రామంలో సర్పంచ్ నాగుల శారద రాజయ్య అధ్వర్యంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. గ్రామంలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం కు దూప దీప నైవేద్యం పథకం మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ శనివారం గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడే కరీంనగర్ లో సిపిఐ వందేళ్ళ ఉత్సవాల బహిరంగ సభ

పత్రికా ప్రకటన.తేది.3/1/2026.

**హాజరుకానున్న జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి.**

**జాతీయ,రాష్ట్ర నేతలు చాడ,తక్కల్లపల్లి,కలవేన.**

భారత కమ్యూనిస్టు పార్టీ.సిపిఐ.వందేళ్ళ ఉత్సవాల సందర్భంగా ఆదివారం కరీంనగర్ లో భారీ ర్యాలీ,బహిరంగ సభ ను రెవెన్యూ గార్డెన్స్ లో నిర్వహిస్తున్నామని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా సిపిఐ జాతీయ కార్యదర్శి,మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి, అతిథులుగా సిపిఐ జాతీయ నాయకులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాస్ రావు,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ లు హాజరవుతున్నారని శ్రీనివాస్ తెలిపారు. భారతదేశ గడ్డపై వందేళ్లు పూర్తిచేసుకుని నిర్విరామంగా, అనునిత్యం కార్మిక,కర్షక,విద్యార్థి,యువజన,మహిళ అభ్యున్నతి కోసం వారి సమస్యల పరిష్కారం కోసం,మానవ హక్కుల కోసం, భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం నిరంతరం ప్రజల మధ్య ఉండి ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహిస్తూ పోరాటాలు నిర్వహిస్తున్న పార్టీ సిపిఐ అని, దేశంలో కమ్యూనిస్టులే ప్రజా రక్షకులుగా పనిచేస్తున్నారని అలాంటి పార్టీ ఈ దేశంలో ఆవిర్భవించి 100 సంవత్సరాలు నిండిన నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఘనంగా ఉత్సవాలు జరుగుతున్నాయని అందులో భాగంగా కరీంనగర్ లో ఆదివారం భారీ, బహిరంగ సభ జరుపుతున్నామని, ర్యాలీలో రెడ్ షర్ట్ వాలంటీర్లు, డప్పు చప్పుళ్ళ,కోలాట బృందాలు,కళాకారుల విప్లవ గేయాలు ఉంటాయని శ్రీనివాస్ తెలిపారు. నగరంలోనీ కమాన్ సర్కిల్ బస్టాండ్ గీత భవన్ చౌరస్తా కలెక్టరేట్ రోడ్డు సిపిఐ జెండాలతో, తోరణాలతో,ఫ్లెక్సీలతో ఎరుపుమయం అయ్యిందని బహిరంగ సభకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని సిపిఐ నాయకులు, కార్యకర్తలతో పాటు వామపక్ష, అభ్యుదయ వాదులు ఈ ర్యాలీ, బహిరంగ సభలో పాల్గొని విజయవంతం చేయాలని శ్రీనివాస్ కోరారు.



# ఓటరు జాబితాలో భారీ తప్పులు

**మున్సిపల్ కమిషనర్‌కు బిఆర్ఎస్ వినతి**



**కరీంనగర్ బ్యూరో, జనవరి 3 (ప్రజాజ్యోతి):**
నగరపాలక సంస్థ పరిధిలోని 66 డివిజన్లలో ఇటీవల ప్రచురించిన ముసాయిదా ఓటరు జాబితా అస్తవ్యస్తంగా ఉందని, తక్షణమే వాటిని సవరించాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ నగర శాఖ అధ్యక్షులు చల్లా హరిశంకర్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయికి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా చల్లా హరిశంకర్ మాట్లాడుతూ, ఈ నెల 1వ తేదీన విడుదల చేసిన ఓటరు జాబితాలో అనేక లోపాలు ఉన్నాయని మండిపడ్డారు.ఒకే ఇంటి నంబర్ కలిగిన కుటుంబ సభ్యుల ఓట్లు వేర్వేరు ప్రాంతాల్లో నమోదు కావడం వల్ల ఓటర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ఇతర వార్డులకు చెందిన ఓటర్లను వేరే వార్డులలో చేర్చడం వల్ల డీలిమిటేషన్ నిబంధనలకు విరుద్ధంగా జాబితా తయారైందని ఆరోపించారు.జాబితాలో వేలాది మందికి ఇంటి నంబర్లు లేకపోవడం వల్ల వారి నివాస ప్రాంతాన్ని గుర్తించడం అభ్యర్థులకు, అధికారులకు సవాలుగా మారిందన్నారు.జీవో నెం. 144 ప్రకారం మార్పులు చేయాలిప్రభుత్వం విడుదల చేసిన వీం. 144 ప్రకారం వార్డుల సరిహద్దులు, ఇంటి నంబర్ల కేటాయింపు స్పష్టంగా ఉందని, కానీ ప్రస్తుత జాబితాలో ఆ నిబంధనలు ఎక్కడా పాటించలేదని హరిశంకర్ విమర్శించారు. తప్పుడు ఓట్లను తొలగించి, డీలిమిటేషన్ సరిహద్దుల ప్రకారం పకడ్బందీగా తుది జాబితాను విడుదల చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను కోరారు.

# సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు

**వేములవాడ జనవరి, 3: ప్రజాజ్యోతిః**
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శాత్రాజుపల్లి లో సావిత్రిబాయి పూలే గారి జన్మదినం సందర్భంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో మంచి పరిణామం. సావిత్రిబాయి పూలే గారి జీవిత చరిత్ర వారు చేసిన త్యాగాలు ఈ సందర్భంగా గుర్తు చేసుకోవడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు శ్రీ వై. శ్రీనివాస్ గారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జీవితం ఎందరో మహిళా మణులకు స్ఫూర్తిదాయకంగా నిలిచిందని కొనియాడారు. మొట్టమొదటి ఉపాధ్యాయురాలిగా పనిచేసి అణగారిన వర్గాల్లో ఆత్మస్థైర్యాన్ని నింపిందని కొనియాడారు. ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్న మహిళ ఉపాధ్యాయునులు శ్రీమతి సి.హెచ్ జీవనజ్యోతి గారు మరియు బి. మాధవి లత గారిని శాలువాలు పూలమాలలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీ ఎం సదయ్య ఎస్. ఏ బయోసైన్స్, శ్రీ ఎల్ కిరణ్ కుమార్ ఎస్ .ఏ ఫిజికల్ సైన్స్, టి సత్యనారాయణ ఎస్. ఏ హిందీ, ఆర్. మల్లేష్ ఎస్ .ఏ తెలుగు, బి. శ్రీనివాస్ ఎస్ .ఏ మ్యాథ్స్, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీ ఎల్. రవి మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




# బిజెపి వేములవాడ రూరల్ మండలాధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ ఆధ్వర్యంలో సంజయ్ మోడీ గిఫ్ట్ సైకిల్ పంపిణీ

**వేములవాడ జనవరి 3: ప్రజాజ్యోతిః**
భారతీయ జనతా పార్టీ వేములవాడ రూరల్ మండల అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ ఆధ్వర్యంలో మర్రిపల్లి గ్రామంలోనీ %గ్జానీూ% పాఠశాలలో 10వ తరగతి విద్యార్థిని విద్యార్థుల కు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ "మోడీ గిఫ్ట్"గా అందజేస్తున్న సైకిల్ పంపిణీ కార్యక్రమలో ముఖ్యఅతిథిగా రాజన్న సిరిసిల్ల జిల్లా భాజపా మాజీ అధ్యక్షులు ప్రతాప రామకృష్ణచేతుల మీదుగా సైకిల్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో సంజయ్ అన్నగారు ఏరియా హాస్పిటల్ కి 1.5 కోట్ల నిధులను మంజూరు చేసిన విషయాన్ని గుర్తుచేస్తూ ఎలక్షన్ వరకే పార్టీలు అని గ్రామాభివృద్ధికి అన్ని పార్టీలు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మరిపెల్లి గ్రామ సర్పంచ్ లాస్య ప్రదీప్ నాగయ్య పల్లి గ్రామ సర్పంచ్ మల్లేశం మాజీ




సర్పంచ్ కటకం మల్లేశం ఉపసర్పంచ్లు వార్డు మెంబర్లు మాజీ ఎంపీపీ బండ మల్లేశం మండల ఇంచార్జిగోపు బాలరాజు ప్రధాన కార్యదర్శి తోట శేఖర్ కార్యదర్శి గుమ్మడి శ్రీనివాస్ బూత్ అధ్యక్షులు లక్కం తిరుపతి మారం రాజేందర్ ఆవునూరి తిరుపతి శక్తి కేంద్రం ప్రభారీ గోపు ప్రవీణ్ సీనియర్ నాయకులు చేట్టిపల్లి రవి కిషోర్ రాచర్ల రాజు నేదూరి లక్ష్మణ్ గ్రామ ప్రజలు వెంకటేష్ దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# శాతవాహన అదనపు పరీక్షల నియంత్రణ అధికారిగా డా.సరసిజ

**కరీంనగర్ టౌన్, జనవరి 3( ప్రజాజ్యోతి):**
శాతవాహన విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ విభాగంలో డా. ఎం. శరసిజను యుజీ పరీక్షల విభాగంలో అదనపు పరీక్షల నియంత్రణ అధికారిగా ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ రిజిస్టర్ ఆచార జాస్తి రవికుమార్ సమక్షంలో ఉత్తర్వులు అందజేశారు. ఆమెరసాయనికశాస్త్రంలో సహాయ ఆచార్యులుగా సేవలందిస్తున్నారు. ఇంతకుముందు సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్, బి సి సెల్ డైరెక్టర్ గా కొనసాగారు.




# తనుగుల లో సావిత్రిబాయ్ పూలే జయంతి వేడుకలు

**నివాళులు అర్పించిన సర్పంచ్ జక్కే కిరణ్**

**జమ్మికుంట, జనవరి03 ( ప్రజాజ్యోతి ):**
జమ్మికుంట మండలం తనుగుల గ్రామ పంచాయితీ ఆవరణలో సావిత్రి బాయ్ పూలే 195 జయంతి ఉత్సవాలు గ్రామ సర్పంచ్ జక్కే కిరణ్ గౌడ్ అధ్యక్షతన పాలక వర్గం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భముగా సర్పంచ్ జక్కే కిరణ్ గౌడ్ మాట్లాడుతు రాష్టంలో మహిళలకు సమాన హక్కులు సమ న్యాయం జరిగిన రోజు సావిత్రి బాయ్ పూలే కి నిజమైన ఘనమైన నివాళి అన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీసీ జేఏసీ రాష్ట కన్వీనర్ సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడ సంఘము రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు జక్కే వీరస్వామి గౌడ్ సావిత్రి బాయ్ పూలే చిత్ర పటానికి పూలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఆయన మాట్లాడుతూ...ఆడపిల్లలను చదువు మనిపిస్తున్న రోజుల్లో తను చదువుకొని తనే ఉపాధ్యాయురాలుగా మహిళలకు చదువు చెప్పిన మొట్ట మొదటి మహిళ ఉపాధ్యాయురాలు అని కొనియాడారు. మహారాష్ట్ర లోని పూణే పట్టణంలో 19 బాలికల పాఠాశాలలు నెలకొల్పి వందలాది మంది బాలికలకు చదువు చెప్పిన సావిత్రి బాయ్ పూలే



మహిళలకు అందరికి ఆదర్శనీయురాలని వీరస్వామిగౌడ్ అన్నారు..ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అంబాల స్వప్న - రజనీకాంత్, గ్రామ కార్యదర్శి శ్రీకాంత్, వార్డు సభ్యులు పైడిపల్లి వెంకటేష్, కీర్తన కుమారస్వామి, దాసరి రామకృష్ణ ,వాసాల రాజు, తాళ్ళపెల్లి రాములుగౌడ్ జక్కే చిరంజీవి, జక్కే ప్రణయ్, దోనికల అనిల్, అంగన్వాడీ టీచర్లు అంబటి పద్మ, జైద సువర్ణ, ఆశ వర్కర్ గోల్లేని దీపిక తదితరులు పాల్గొని ఘనంగా నివాళు లు అర్పించారు..

# పొగ మంచుతో నిండిపోయిన ప్రధాన రహదారులు

**వేములవాడ జనవరి, 3: ప్రజాజ్యోతి.**
వేములవాడ లో గత రెండు రోజులుగా పొగ మంచు కమ్మేస్తుంది.తెల్లవారుజామునుండిపొగమంచుతోనిండిపోవడంతో వాహనదారులకు,ఉదయం వాకింగ్ చేసే పాదాచారులకు ఇబ్బంది ఎదురవుతుంది.
వేములవాడతిప్పపురంబస్టాండ్‌నుండిసిరిసిల్లవరకుపొగమంచుతో నిండిపోవడంతోవాహనాలకులైట్లువేసుకొని,ప్రయాణంచేస్తున్నారు.ఎదురుగావచ్చేవెహికల్స్‌కనిపించకపోవడంతోవాహనదారులుతీవ్రఇబ్బందులుఎదుర్కొంటున్నారు.అయితేతెల్లవారుజామునఏర్పడే పొగమంచువాతావరణాన్ని కనువిందు చేస్తుంది.



# మహిళల విద్యాభివృద్ధిలో సావిత్రిబాయిది కీలకపాత్ర

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే



**కరీంనగర్ బ్యూరో, జనవరి 3 (ప్రజాజ్యోతి):** సావిత్రిబాయి పూలే భారతదేశంలో మొట్టమొదట బాలికల పాఠశాలను ప్రారంభించి మహిళల విద్యాభివృద్ధికి బాటలు వేసి ఆదర్శంగా నిలిచారని కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇన్చార్జి డిఈఓ అశ్విని వాకడే తానాజీ పేర్కొన్నారు. ఆమె కృషి వల్లే నేడు మహిళలన్నిరంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా శనివారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆ మహనీయురాలు చిత్రపటానికి అదనపు కలెక్టర్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మహిళా ఉపాధ్యాయులు సావిత్రిబాయి చిత్రపటం వద్ద నివాళు లు అర్పించి ఆమె సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ మహిళల హక్కులు విద్యాభివృద్ధికి సావిత్రిబాయి పూలే కృషి చిరస్మరణీయమని కొనియాడారు. సావిత్రిబాయి చిన్నప్పట్నుంచి పోరాటపటిమా ధైర్యంతో ముందుకు సాగారని ఆమెను ఆదర్శంగా తీసుకొని మహిళలు ముందుకెళ్లాలని సూచించారు. సేవ, విద్య ద్వారా సమాజ పరివర్తనకు తన జీవితాన్ని అంకితం చేసిన మార్గదర్శక సామాజిక సంస్కర్త సావిత్రిబాయి పూలే అని పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే సమానత్వం, న్యాయం, కరుణ సూత్రాలకు కట్టుబడి పనిచేశారని, సామాజిక మార్పుకు విద్య అత్యంత శక్తివంతమైన సాధనమని పూలే దృఢంగా విశ్వసించారనీ తెలిపారు. జ్ఞానం, సాధన ద్వారా జీవితాలను మార్చడానికి ఆమె తన జీవితాన్ని అంకితం చేశారనీ, అణగారిన వర్గాలకు పూలే చేసిన కృషి, సేవ మానవత్వానికి స్ఫూర్తిదాయకమైన ఉదాహరణగా నిలిచారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన జిల్లాలోని మోడల్ స్కూల్ కస్తూర్బా ప్రభుత్వ ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలల మహిళా ఉపాధ్యాయులను అదనపు కలెక్టర్ ఘనంగా సన్మానించారు. ఆయా పాఠశాలల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించేందుకు మరింత అంకితభావంతో ఇదే స్ఫూర్తితో పనిచేసే జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఉపాధ్యాయులకు అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్ ప్లానింగ్ కోఆర్డినేటర్ మిల్కురి శ్రీనివాస్ జిఈసిఓ కృపారాణి, విద్యాశాఖ అధికారులు మహిళ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రి బాయి పూలే 195వ జయంతి వేడుకలు


## బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింగోజు శ్రీనివాస్



**కరీంనగర్ టౌన్ జనవరి 3( ప్రజా జ్యోతి ):** బీసీ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నల్లగొని శ్రీనివాస్ ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే జయంతి సందర్బంగా జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్ తెలంగాణ చౌక్ లో సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్బంగా నర్సింగోజు శ్రీనివాస్ మాట్లాడుతూ భారతీయ సంఘసంస్కర్త, ఉపాధ్యాయుని,రచయిత్రి ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతిరావు పూలే భార్య, కుల,మత బేధాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి ఆధునిక విద్య ద్వారానే శ్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె తన భర్తతో కలిసి 1848 జనవరి ఒకటిన పూణేలో మొట్టమొదటి బాలికల పాఠశాలను ప్రారంభించింది. భారతదేశం మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే అని స్త్రీ సమాజ శ్రేయస్సు కొరకు ఆమె ఎన్నో వివక్షలు ఎదుర్కొందని అన్నారు. కుల వ్యవస్థకు,పితృస్వామ్యానికి వ్యతిరేకంగా,శూద్రుల, అస్పృశ్యుల,మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేసిన సావిత్రిబాయి పూలే నేటి తరానికి,భవిష్యత్ తరానికి ఆదర్శప్రాయమన్నారు. ఆమె జయంతి సందర్భంగా తెలంగాణ చౌక్ లో ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఉమామహేశ్వర్ ,బిసి యువజన సంఘం ఆర్గనైజేషన్ సెక్రటరీ లింగంపల్లి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు నల్లగొనీ శ్రీనివాస్, బీసీ సంగం నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మానవీయ దృష్టితో శాశ్వత నివాస మంజూరు చేయాలని తాసిల్దారుకు నర్పంచ్ కి విజ్ఞప్తిద

## అమ్మ ఫౌండేషన్ సామాజిక కార్యకర్త ఆకుల మురళి గౌడ్



**ఎల్లారెడ్డిపేట జనవరి 3 (ప్రజా జ్యోతి ):** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కీర్తిశేషులు /హనుమరాజు కుటుంబం గత కొద్ది రోజులుగా పూరి గుడిసెలో బాత్రూం సైతం లేక దీన పరిస్థితిలో జీవనం కొనసాగిస్తున్నారు .ఆ కుటుంబానికి మానవీయకోణం దృష్టితో శాశ్వత నివాసాన్ని మంజూరు చేయాలని గ్రామ సర్పంచికి ,ఎమ్మార్వో గారికి వినతిపత్రం అందించారు .తీవ్రమైన చలి నివాసయోగ్యం కానీ పూరి గుడిసెలో నివాసాన్ని చూడలేకపోతున్నామని ప్రభుత్వము అధికారులు దీనిపైన స్పందించి నూతన గృహాన్ని మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు .ఈ కార్యక్రమంలో గుండాటి వెంకటరెడ్డి , ఎడ్ల సందీప్ ,బురక వేణు ,జీడి శ్రీనివాస్ ,పెరుమాండ్ల రవి ,ఎలగందుల గణేష్ ,అల్లం శ్రీకాంత్ ,లింగాల రామచంద్రం ,తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ టీచర్ గా నీలోఫర్ సుల్తానా ఎంపిక

## సన్మానించిన అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకిడే



**జమ్మికుంట, జనవరి 03 ( ప్రజాజ్యోతి ):** సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా జమ్మికుంట కస్తూర్బా గాంధీ పాఠశాలలో (కెజిబివి) ఫిజిక్స్ టీచర్ పనిచేసే నీలోఫర్ సుల్తానా ను ఉత్తమ ఉపాధ్యాయురాలుగా కలెక్టరేట్ లో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకిడే శాలువ తో సన్మానించారు. కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా 10మంది ఉత్తమ మహిళా ఉపాధ్యాయులను ఎంపిక చేసి సన్మానించారు. జమ్మికుంట నుండి నీలోఫర్ సుల్తానా ను ఉత్తమ టీచర్ గా ఎంపిక కావడం పట్ల మండల విద్యాధికారి హేమలత, కెజిబివి స్పెషల్ ఆఫీసర్ సుప్రియ, ఉపాద్యాయులు అభినందించారు.

# గోపాల్ రావు పేటలో సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద ప్రైవేట్ సాంగ్

**రామడుగు,జనవరి 3(ప్రజా జ్యోతి):** రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామంలోని సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద శనివారం రేలా రేలా రేలారే ప్రేమ్ భూక్య గంగాధర్ నాయక్ దర్శకత్వంలో రేలా రేలా రేలారే సమ్మక్క సారక్క పాట చిత్రీకరణ ను గ్రామ సర్పంచ్ ఎడవెల్లి వనజ నరేందర్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి పూజ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం రేలా రేలా రేలారే ప్రేమ్. పాటను సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద ఘనంగా చిత్రీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎడవెల్లి వనజ నరేందర్ రెడ్డి ఉప సర్పంచ్ బుర్ర నరేష్ గౌడ్ గౌడ సంఘం అధ్యక్షులు ఏగోలపు కొమురయ్య గౌడ్ మాజీ సర్పంచ్ నేరెళ్ల అంజయ్య గౌడ్ జాతీయ యువజన అవార్డు గ్రహీత అల్వాల విష్ణు గౌడ సంఘం పాలకవర్గ సంఘం సభ్యులు గౌడ సంఘం పాలకవర్గ సభ్యులు వైస్ ప్రెసిడెంట్ బుర్ర గంగయ్య గౌడు, సభ్యులు ఏపూరి పరుశురాం గౌడ్ కాసారపు బుచ్చి రాములు గౌడ్ నేరెళ్ల తిరుపతి గౌడ్ ముంజ శేఖర్ గౌడ్ పొన్నం లింగస్వామి గౌడ్ తాళ్లపల్లి మల్లయ్య గౌడ్ నేరెళ్ల తిరుపతి గౌడ్ వార్డు సభ్యులు మాజీ ఉపసర్పంచి మధుసూదన్ రెడ్డి రేండ్ల మల్లేశం డింగిరి రమణచార్యులు రణధీర్ పొన్నం కరుణాకర్ గౌడ్ అల్వాల శంకర్ కొండ తిరుపతి గౌడ్ సుద్దాల నందయ్య కొండపోచాలు ఏపూరి భద్రయ్య ఏపూరి అంజయ్య దుశేటి కృష్ణ చారి కొలిపాక మల్లయ్య రేణిగుంట భూమయ్య కొలిపాక నాగరాజు కళాకారులు గ్రామస్తులు మహిళలు యువకులు పాల్గొన్నారు. రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామంలోని సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద శనివారం రేలా రేలా రేలారే ప్రేమ్ భూక్య గంగాధర్ నాయక్ దర్శకత్వంలో రేలా రేలా రేలారే సమ్మక్క సారక్క పాట చిత్రీకరణ ను గ్రామ సర్పంచ్ ఎడవెల్లి వనజ నరేందర్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి పూజ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం రేలా రేలా రేలారే ప్రేమ్. పాటను సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద ఘనంగా చిత్రీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎడవెల్లి వనజ నరేందర్ రెడ్డి ఉప సర్పంచ్ బుర్ర నరేష్ గౌడ్ గౌడ సంఘం అధ్యక్షులు ఏగోలపు కొమురయ్య గౌడ్ మాజీ సర్పంచ్ నేరెళ్ల అంజయ్య గౌడ్ జాతీయ యువజన అవార్డు గ్రహీత అల్వాల విష్ణు గౌడ సంఘం పాలకవర్గ సంఘం సభ్యులు గౌడ సంఘం పాలకవర్గ సభ్యులు వైస్ ప్రెసిడెంట్ బుర్ర గంగయ్య గౌడు,సభ్యులు ఏపూరి పరుశురాం గౌడ్, కాసారపు బుచ్చి రాములు గౌడ్,నేరెళ్ల తిరుపతి గౌడ్, ముంజ శేఖర్ గౌడ్ పొన్నం లింగస్వామి,గౌడ్ తాళ్లపల్లి మల్లయ్య గౌడ్,నేరెళ్ల తిరుపతి గౌడ్, వార్డు సభ్యులు మాజీ ఉపసర్పంచి మధుసూదన్ రెడ్డి రేండ్ల మల్లేశం డింగిరి రమణచార్యులు రణధీర్ పొన్నం కరుణాకర్ గౌడ్,అల్వాల శంకర్,కొండ తిరుపతి గౌడ్ సుద్దాల నందయ్య కొండపోచాలు,ఏపూరి భద్రయ్య,ఏపూరి అంజయ్య, దుశేటి కృష్ణ చారి,కొలిపాక మల్లయ్య రేణిగుంట భూమయ్య,కొలిపాక నాగరాజు,కళాకారులు, గ్రామస్తులు మహిళలు యువకులు పాల్గొన్నారు



## పారమిత విద్యార్థుల ఔదార్యం



**కరీంనగర్ టౌన్, జనవరి 3( ప్రజాజ్యోతి):**
స్థానిక అల్గునూర్ లోని పారమిత విద్యార్థులు తమ ఔదార్యాన్ని మరోసారి నిరూపించారు. విద్యార్థుల సంపూర్ణ అభివృద్ధి లక్ష్యంగా, సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా, 6వ నుండి 9వ తరగతులకు చెందిన విద్యార్థులు స్థానిక హౌసింగ్ బోర్డ్ కాలనీలోని వీరబ్రహ్మేంద్రస్వామి వృద్ధాశ్రమంను సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ నివసిస్తున్న సుమారు 58 మంది వృద్ధులకు రెండు టేబుళ్లు, 10 లీటర్ల పాలు, అల్పాహారం తో పాటు ఇతర నిత్యావసర వస్తువులను అందజేశారు. వృద్ధుల అవసరాలను స్వయంగా తెలుసుకొని, ప్రేమతో సేవ చేయడం ద్వారా విద్యార్థులు మానవీయ విలువలను ఆచరణలో చూపించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో సహానుభూతి, బాధ్యతాభావం, సేవా మనస్తత్వాన్ని పెంపొందించిందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పారమిత విద్యా సంస్థల అధినేత డా. ఈ. ప్రసాద రావు మాట్లాడుతూ, "సామాజిక స్పృహతో ఎదిగే విద్యార్థులే దేశ భవిష్యత్తు. ఇలాంటి సేవా కార్యక్రమాలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ఎంతో దోహదపడతాయి" అని విద్యార్థులను అభినందించారు. ఈ సేవా కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ వి. యూ. ఎం. ప్రసాద్, ప్రిన్సిపాల్ శ్రీకర్, ఉపాధ్యాయులు జి. నాగరాజు, రామాంజన్ రెడ్డి, మాధవి, అమిత్, అలోక్, పి.ఈ.టి. జె. శ్రీనివాస్, వృద్ధాశ్రమం నిర్వాహకుడు వీరమాధవ్ తదితరులు పాల్గొని విద్యార్థులకు ప్రోత్సాహం అందించారు.

## జమ్మికుంట మున్సిపల్ ఓటర్ లిస్ట్ లో గందరగోళం

**బోగస్ ఓట్లు తొలగించాలి**

**జమ్మికుంట, జనవరి03 ( ప్రజాజ్యోతి ):**
జమ్మికుంట మున్సిపాలిటీ అధికారులు విడుదల చేసిన 30 వార్డులకు చెందిన ఓటర్ లిస్టులలో గందరగోళం నెలకొంది. ఓటర్ లిస్టులో డబుల్ పేర్లు రావడం చనిపోయిన వారి కి ఓటు హక్కు కొనసాగడం ఇంటి నంబర్లు లేనటువంటి వ్యక్తులకు ఓటు హక్కు రావడంపై పరిశీలించిన ప్రజలు తమకు తెలువకుండా తమ ఇంటి నెంబర్ పై గుర్తుతెలియని బోగస్ ఓట్లు ఎక్కడివని అధికారులకు ఫిర్యాదు చేస్తున్నారు. 28వ వార్డులో వింత పరిస్థితి వెలుగు చూసింది. వార్డులోని ఇంటి నంబర్ 7-7-137/1 యజమాని అల్లం చంద్రయ్య తన ఇంట్లో తమకు సంబంధం లేని 6 ఓట్లు నమోదయ్యాయని మున్సిపల్ కమిషనర్, తహశీల్దార్ కి ఫిర్యాదు చేశారు. తమ కుటుంబసభ్యులు కాకపోయినా, ఎవరో తెలియని వ్యక్తుల పేర్లు తమ ఇంటి నంబర్ తో ఓటర్ లిస్ట్ లో ఎలా వచ్చాయని ఆయన ప్రశ్నించారు. సామాజిక వేత్త గుర్రపు మహేంద్రనాద్ పిర్యాదు చేశారు.. 30వార్డులలో ఒకే వ్యక్తి కి రెండేసి ఓట్ల చొప్పున సుమారు 300 ఓట్లు ఉన్నాయని, మృతి చెందిన వారు ఓట్లు 100కి పైగా ఉన్నాయని వాటిని తొలగించాలని కోరారు. కొందరు ఇంటి నెంబర్ తో సంబంధం లేని బోగస్ ఓట్లు తొలగించాలని తహశీల్దార్ ని కోరినట్లు తెలిపారు. ఒకే ఇంటి నంబర్ కలిగిన కుటుంబ సభ్యుల ఓట్లు వేర్వేరు ప్రాంతాల్లో నమోదు కావడం వల్ల ఓటర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇతర వార్డులకు చెందిన ఓటర్లను వేరే వార్డులలో చేర్చడం వల్ల డీలిమిటేషన్ నిబంధనలకు విరుద్ధంగా జాబితా తయారైందని ఆరోపించారు. జాబితాలో కొందరికి ఒకే ఫోటో ఇద్దరు ముగ్గురికి వచ్చినట్లు పిర్యాదు చేశారు.



## బాలికల ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**మంథని, జనవరి 03 (ప్రజాజ్యోతి):**
దేశంలోనే మొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 195 వ జయంతి వేడుకలను మంథని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి మహిళల కొరకు విద్యాసంస్థలు స్థాపించడం మహిళా విద్యాభివృద్ధికి కృషి చేయడం వంటి అనేక అంశాలను విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు. పాఠశాలలో పనిచేస్తున్న మహిళ ఉపాధ్యాయినీలకు శాలువాతో ఘన సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమలత ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## సైబర్ క్రైం పట్ల అవగాహన కలిగించే ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ కార్యక్రమం

**వేములవాడ రూరల్ మండల గ్రామాలలో అవగాహన-ఎస్ ఈ వెంకట్రాజం**

**గ్రామాలలో సైబర్ మీద అవగాహన కోసం పోస్టర్ల అంటివేత**

**వేములవాడ జనవరి, 3: ప్రజజ్యోతిః**
వేములవాడలోసైబర్‌నేరాలపై ప్రజల్లో అవగాహనకల్పించేందుకు తెలంగాణా సైబర్ క్రైమ్ వారి ఆధ్వర్యంలో ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ కార్యక్రమం లో భాగంగా పోస్టర్ల తో అవగాహన,ఈ సందర్భంగా వేములవాడ రూరల్ సైబర్ వారియర్ కానిస్టేబుల్ రాజశేఖర్ మండలం లోని వట్టెల, ఫాజుల్ నగర్, తూర్కాషినగర్, నమిలిగుండుపల్లి, నూకలమర్రి, చెక్కపల్లి మరియు ఎదురుగట్ల గ్రామాలలో వ్యాపార సంస్థలు, బస్టాండ్ కూడళ్ళు, పాఠశాలలు,షాపింగ్ మాల్స్, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సైబర్ క్రైం నివారణపై పోస్టర్లను అంటించారు. ఈ సందర్భంగా వేములవాడ రూరల్ ఎస్ ఈ వెంకట్రాజం మాట్లాడుతూ,ఏపీకే ఫైల్స్ స్కామ్ ప్రస్తుతం అధికంగా జరుగుతుంది అని ఎవరు కూడా ఏపీకే ఫైల్స్ ఇన్స్టాల్ చేసుకోవద్దు అని ఆన్‌లైన్ మోసాలు, ఫోన్ కాల్స్ ద్వారా జరిగే మోసాలు, నకిలీ లింకులు, ఓటీపీ దుర్వినియోగం వంటి వాటిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తెలియని లింకులపై క్లిక్ చేయకూడదని, వ్యక్తిగత



వివరాలు ఎవరికీ తెలియజేయకూడదని తెలిపారు. సైబర్ నేరాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫోన్ చేయాలని, లేదా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. సైబర్ క్రైం నివారణలో ప్రజల సహకారం ఎంతో అవసరమని, ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉంటే మోసాలను అరికట్టవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ కానిస్టేబుల్ రాజశేఖర్, వినయ్ కుమార్, స్థానికులు పాల్గొన్నారు.

## ఎస్.ఐ.ఆర్ 2002 తో ఓటర్ల మ్యాప్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలి

**ఎన్నికల సంఘం రాష్ట్ర సీఈవో సుదర్శన్ రెడ్డి-15 రోజులలో కనీసం 70% మ్యాపింగ్ పూర్తి చేయాలి**

**ప్రత్యేక సమగ్ర సవరణ ఓటర్ జాబితాపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష**

**హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**




**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జనవరి-03:(ప్రజాజ్యోతి):**
ఎస్.ఐ.ఆర్ 2002 జాబితాతో 2025 ఓటర్ల జాబితా ఓటర్ల మ్యాప్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని ఎన్నికల సంఘం రాష్ట్ర సీఈవో సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. ఎస్.ఐ.ఆర్ ఓటర్ల జాబితా 2025 పై అన్ని జిల్లాల కలెక్టర్లతో ఎన్నికల సంఘం రాష్ట్ర సీఈవో సుదర్శన్ రెడ్డి హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శనివారం సమీక్ష నిర్వహించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికల సంఘం రాష్ట్ర సీఈవో సుదర్శన్ మాట్లాడుతూ రాష్ట్రం ఎస్.ఐ.ఆర్ ఓటరు జాబితా మ్యాపింగ్ ఇప్పటివరకు కేవలం 41 శాతం మాత్రమే చేసిందని, రాబోయే 15 రోజులలో కనీసం 70% మ్యాపింగ్ పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎస్.ఐ.ఆర్ 2002 ను ఎస్.ఎస్.ఆర్ 2025 లింకేజీ ప్రక్రియలు బూత్ స్థాయి అధికారుల సహకారం తీసుకొని వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ప్రతి బూత్ స్థాయి అధికారి రోజుకు 30 ఎంట్రీలు టార్గెట్ గా చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్.ఐ.ఆర్ 2002 ను ఎస్.ఎస్.ఆర్ 2025 తో లింకేజీ ప్రక్రియ, అదే విధంగా 2002 ఓట్లతో కుటుంబ సభ్యుల లింకేజీ ప్రక్రియ పూర్తయి అధికారులు వేగవంతంగా పూర్తి చేయించాలని అన్నారు. ఎస్.ఐ.ఆర్ జాబితా రూప కల్పన అధికారికంగా ప్రారంభం కాగానే అవసరమైన మేర ఎన్యుమరేటరీ ఫారాలను అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ప్రింట్ చేసుకొని సంబంధిత పోలింగ్ బూత్ లకు పంపిణీ చేయాలని అన్నారు. ప్రతి ఇంటికి రెండు ఫారాల చొప్పున బి.ఎల్.ఓ దగ్గర అందుబాటులో పెట్టాలని సూచించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రిటర్నింగ్ అధికారి, ఏఈఆర్ఓ, డిప్యూటీ తహసిల్దారులు, బి.ఎల్.ఓ సూపర్వైజర్లతో రెగ్యులర్గా సమావేశాలు నిర్వహించాలని, ప్రతిరోజు లక్ష్యాలను నిర్దేశించుకోని ఎస్.ఐ.ఆర్ చేపట్టేలా కార్యాచరణ తయారు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# అసంపూర్తిగా ఉన్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయండి

## రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**గోదావరిఖని , జనవరి 3(ప్రజా జ్యోతి):** రామగుండం నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ప్రభుత్వాన్ని కోరారు.ఈ మేరకు శనివారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో ఆయన నియోజకవర్గ అభివృద్ధిని ప్రస్తావించారు.గోదావరి నది పరీవాహక ప్రాంతంలో నిరుపేదలకు ఇళ్ల నిర్మాణం చేపట్టామని,ప్రతిసారి గోదావరినది వరద నీటితో నిండుకుంటున్నాయని పేర్కొన్నారు.ఈసారి ప్రత్యేక నిధులు కేటాయిస్తే మరమ్మతులు చేసి నిరుపేదలకు అందిస్తామని పేర్కొన్నారు.వైయస్సార్ సర్కారు హయాంలోనే సుమారు 18వేల మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చినట్లు గుర్తు చేశారు.ఈసారి ఈ ప్రాంతంలో కాంట్రాక్టు కార్మికులు అధికంగా ఉన్నారని,వారి బతుకుదెరువు కోసం ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని,ఈ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పరిశీలించి ఇళ్ల నిర్మాణానికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా నర్సింగాపూర్ గ్రామం లో ఉచిత వైద్య శిబిరం

**వీణవంక, జనవరి 3, ( ప్రజాజ్యోతి ):** కరీంనగర్ జిల్లా వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలో గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే పవిత్ర లక్ష్యంతో హరి హర క్షేత్రం నర్సింగాపూర్ పోషక సమితి ట్రస్ట్ గ్రూప్ ఆధ్వర్యంలో, ట్రస్ట్ సభ్యులు పత్తి దిలీప్ రెడ్డి, సరోత్తం రెడ్డి కుమారుడు వారి సహకారంతో, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో పేరు గాంచిన వేద కంటి మరియు చెవి ముక్కు గొంతు వైద్య ఆసుపత్రి సౌజన్యంతో, నర్సింగాపూర్ గ్రామంలో భారీ స్థాయిలో ఉచిత కంటి మరియు చెవి ముక్కు గొంతు వైద్య శిబిరం నిర్వహించనున్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో కంటి చూపు సమస్యలు, చెవికి సంబంధించిన లోపాలు, ముక్కు మరియు గొంతు వ్యాధులు గ్రామీణ ప్రజల్లో ఎక్కువగా కనిపిస్తున్న నేపథ్యంలో, ఖరీదైన వైద్య ఖర్చులు భరించలేని పేద ప్రజలకు ఈ శిబిరం ఒక గొప్ప వరంగా నిలవనుంది. చిన్న సమస్యను నిర్లక్ష్యం చేయడం వల్ల పెద్ద వ్యాధిగా మారుతున్న సందర్భాలను దృష్టిలో పెట్టుకొని, ముందస్తు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన చికిత్సను ఉచితంగా అందించడమే ఈ శిబిరం ముఖ్య ఉద్దేశం.తేదీ 04-01-2026 రోజునసమయంఉదయం ఏడు గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు,శిబిర స్థలం,ప్రభుత్వ పాఠశాల, గ్రామం నర్సింగాపూర్, మండలం,వీణవంక, శిబిరంలో ఉచితంగా అందించే సేవలు,కంటి సంబంధిత పూర్తి వైద్య పరీక్షలుచెవి ముక్కు గొంతు సంబంధిత వైద్య పరీక్షలు, కంటి చుక్కలు ఉచిత పంపిణీ చెవి ముక్కు గొంతు వ్యాధులకు అవసరమైన మందులు ఉచితం దగ్గర చూపు సమస్య ఉన్నవారికి ఉచిత కళ్లజోడ్లు, కంటి మరియు చెవి ముక్కు గొంతు ఆరోగ్యంపై వైద్యుల సలహాలు ప్రజలకు ప్రత్యేక రాయితీలతో మరో గొప్ప అవకాశం, కేవలం వైద్య పరీక్షలకే కాకుండా, అవసరమైన వారికి మరింత మెరుగైన చికిత్స అందించాలనే ఉద్దేశంతో, చెవి ముక్కు గొంతు లోపలి పరీక్షలపై యాభై శాతం రాయితీ కంటి మరియు చెవి ముక్కు గొంతు శస్త్ర చికిత్స అవసరమైన రోగులకు, ఆసుపత్రిని సందర్శించినప్పుడు ప్రత్యేక రాయితీలతో శస్త్ర చికిత్సలు నిర్వహించబడతాయిఇది గ్రామీణ ప్రజలకు అరుదైన అవకాశం అని నిర్వాహకులు తెలిపారు. అనుభవజ్ఞులైన వైద్యుల సేవలుఈ శిబిరంలో అనుభవం కలిగిన నిపుణ వైద్యులు స్వయంగా హాజరై ప్రజలకు సేవలందించనున్నారు. కంటి వ్యాధులు, చెవి ముక్కు గొంతు సమస్యలపై పూర్తి అవగాహనతో పాటు, అవసరమైన సూచనలు అందించి, భవిష్యత్తులో ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలో మార్గదర్శనం చేయనున్నారు. అన్ని వయస్సుల వారికి ఈ శిబిరం అందుబాటులో ఉంటుంది.పిల్లలు, యువత, మహిళలు, వృద్ధులు ఎవరికైనా కంటి లేదా చెవి ముక్కు గొంతు సంబంధిత సమస్యలు ఉన్నట్లయితే ఈ శిబిరాన్ని తప్పక వినియోగించుకోవాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేస్తున్నారు. చిన్నపిల్లల కంటి చూపు లోపాలు, వృద్ధుల చెవి వినికిడి సమస్యలు మొదలైన వాటికి సమయానికి చికిత్స పొందితే జీవితకాలం ఉపశమనం పొందవచ్చని వైద్యులు సూచిస్తున్నారు. నర్సింగాపూర్ గ్రామం మరియు పరిసర గ్రామాల ప్రజలందరికీ వినమ్ర విజ్ఞప్తిఈ ఉచిత వైద్య శిబిరాన్ని తప్పకుండా సద్వినియోగం చేసుకొని, మీ ఆరోగ్యాన్ని కాపాడుకోండి.

ఈ సమాచారం మీ కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, పొరుగువారు మరియు గ్రామ ప్రజలందరికీ తెలియజేసి, మరింత మంది ఈ అవకాశాన్ని ఉపయోగించుకునేలా సహకరించండి.

# కావ్యపూలే సావిత్రిభాయికి ఘన జయంతి నివాళి




**వేములవాడ జనవరి 3:ప్రజ జ్యోతి.** ప్రాథమిక పాఠశాల సనుగులలో సామాజిక విప్లవ కెరటం సావిత్రిభాయి పూలే జయంతి కార్యక్రమం విద్యార్థులు ఉపాధ్యాయులు వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ముఖేష్ కటుకూరి మాట్లాడుతూ సావిత్రి భాయి జనవరి 3/1831 న మహారాష్ట్ర లోని నైగాస్ గ్రామంలో జన్మించి అనగారిన వర్గాల కోసం వారి జీవిత భాగస్వామి జ్యోతిభా పూలేతో కలిసి సమాజంలోని కులభూతం అసమానతలపైన నిరంరం పోరాటం చేషారు. కులవ్యవస్థ,స్త్రీ దాస్యానికి వ్యతిరేక పోరాటం చేషారు.సావిత్రిభాయి పూలే కేవలం విద్యకే పరిమితం కాకుండా, కుల వివక్ష, స్త్రీల అణచివేత,బాల్యవివాహం సతి సంప్రదాయం వంటి దురాచారాలపై నిర్భయంగా పోరాడారు అస్పృశ్యుల కోసం పాఠశాలలు, ఆశ్రమాలు ప్రారంభించి, వారికి సమాన గౌరవం కల్పించాల్సిన అవసరాన్ని సమాజానికి చాటిచెప్పారు కవయిత్రిగా సావిత్రిభాయి ఆమె ఒక సామాజిక చైతన్య కవయిత్రి కూడా కావ్యఫూలే బావన్నక్షీ సుబోధ్ రత్నాకర్ వంటి కవితా సంపుటాలు ఆమె రచనలలో ప్రసిద్ధి చెందాయి ఈ కవితలలో విద్య, స్వేచ్ఛ సమానత్వం, మానవత్వం ప్రధానాంశాలుగా దర్శనమిస్తాయని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కోరెపు శ్రీనివాస్, నాతరి నాగమణి చింతల హరిష్మా, యాస నవ్య విద్యార్థులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞత పాలాభిషేకం

## - నాగారం సర్పంచ్ సర్పంచ్ బెల్లంకొండ శ్రీదేవి-సత్యనారాయ ణ రెడ్డి



**మంథని, జనవరి 03 (ప్రజాజ్యోతి):** మంథని మండలం నాగారం గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీ కోదండ రామాలయం ను ధూప దీప నైవేద్యంకి మంజూరు చేయించిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చిత్రపటానికి సర్పంచ్ బెల్లంకొండ శ్రీదేవి-సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం పాలాభిషేకం చేశారు. ఇటీవల నాగారం నుంచి కన్నాల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వరకు బీటీ రోడ్డు విస్తరణ నిధులు మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో కోదండ రామాలయం ను ధూప దీప నైవేద్యంకి మంజూరు చేయించిడం హర్షదయకమని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామాలయం పూజారి దూలం నర్సయ్య, ఉపసర్పంచ్ ఎరుకల లలిత-వెంకటస్వామి గ్రామ పంచాయతీ పాలకవర్గం, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బుడిద శంకర్, మాజీ సర్పంచ్ రాం రాజశేఖర్, మాజీ ఉపసర్పంచ్ బెల్లంకొండ భాస్కర్ రెడ్డి శ్రీ కోదండ రామాలయం కమిటీ అధ్యక్షుడు చిప్ప రాజబాబు, కమిటీ సభ్యులు బీచుపెల్లి చంద్రయ్య, గోపు చంద్రయ్య, రేగళ్ల శంకర్, ఎరుకల రమేష్ ,బుడిద పోచయ్య, బూడిద నర్సయ్య, జంజర్ల దుర్గరాజు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రగతి పాఠశాలలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి




**రామగిరి, జనవరి 03 (ప్రజాజ్యోతి) :** స్థానిక సెంటినరీ కాలనీలోని ప్రగతి పాఠశాలలో భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో మహిళా ఉపాధ్యాయినులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అబ్బు కేశవరెడ్డి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతీయ సమాజ సంస్కర్తగా, రచయిత్రిగా, మహిళా విద్యకు మార్గదర్శిగా విశేష సేవలందించారని అన్నారు. ఆధునిక విద్య ద్వారానే సామాజిక విముక్తి సాధ్యమని నమ్మిన ఆమె, భర్త జ్యోతిరావు పూలేతో కలిసి 1848 జనవరి 1న పుణెలో తొలి బాలికల పాఠశాలను స్థాపించారని గుర్తు చేశారు. కుల, మత, లింగ భేదాలకు అతీతంగా శూద్రులు, మహిళల హక్కుల కోసం పోరాడిన మహోన్నత వ్యక్తిత్వం సావిత్రిబాయి పూలే అని తెలిపారు. సమాజంలో చాలామందికి ఆమె జ్యోతిరావు పూలే భార్యగానే తెలిసినా, ఆధునిక భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా ఆమె స్థానం అపూర్వమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ గోవర్ధన్ రావు, ఉపాధ్యాయినులు రజిత, ఇందిరా, స్వాతి, కోమలత, అపూర్వ, శైలజ, శ్యామల, జ్యోతి, సౌమ్య, మౌనిక, రమ్య, కావ్య, శృతి, భాగ్యలక్ష్మి, సౌజన్య, ఉష, బిందు, వసంతతో పాటు విద్యార్థినీ-విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వేములవాడ పట్టణంలో పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే


## చేస్తున్న కరీంనగర్ గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ



**వేములవాడ జనవరి, 3: ప్రజాజ్యోతి.**
జాతీయ గణాంక శాఖ 2026వ సంవత్సరానికి గాను ప్రజల ఉపాధి స్థితిగతులపై పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే నిర్వహిస్తున్న సర్వేల్లో భాగంగా వేములవాడ పట్టణంలో గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ సర్వే నిర్వహించారు .ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా పట్టణాలు గ్రామాలను ఎంపిక చేసుకుని ప్రజల ఉపాధి స్థితిగతులపై సర్వేలో భాగంగా మొదట సాధారణ వివరాలతో సర్వే చేసిన అనంతరం ట్యాబ్ ద్వారా గ్రామంలో కొన్ని కుటుంబాలను ఎంపిక చేసి మూడు నెలల పాటు నెలకు ఒకసారి పూర్తి సర్వే చేసి ప్రత్యేక ట్యాబ్లో వివరాలు నమోదు చేస్తామని గుర్రం శ్రీనివాస్ గౌడ్ తెలిపారు .తొలి విడతలో కుటుంబ యజమాని పేరు సభ్యులు వారి విద్యా అర్హతల గురించి చదువు మానేసిన ఉన్నత చదువులు వృత్తివిద్య కోర్సులు ఉద్యోగం స్వయం ఉపాధి వివరాలు రోజువారి కూలీ అయితే వారంలో ఏ పని చేశారో ఎన్ని గంటలు పని చేశారో ఎంత వేతనం పొందారో వివరాలతో పాటు మహిళలు స్వయం ఉపాధి పొందే వాళ్ళు అయితే వారి ఆదాయ వివరాలను కూడా నమోదు చేసుకుంటామని గుర్రం శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గణాంకశాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్ మున్సిపల్ మేనేజర్ సంపత్ రెడ్డి ఎంపీ ఎస్ఓ తిరుపతి మున్సిపల్ బిల్ కలెక్టర్ జగదీష్ మరియు మున్సిపల్ మెప్మా సెక్షన్ సిబ్బంది జ్యోతి మరియు భూదేవి మున్సిపల్ సిబ్బంది ఖలీల్ మరియు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కోరపల్లి లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**జమ్మికుంట, జనవరి03 ( ప్రజాజ్యోతి ):**
జమ్మికుంట మండలం కోరపల్లి లో సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలు పింగిలి చైతన్య - రమేష్ ముదిరాజ్, పల్లె కవిత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సావిత్రిబాయి పూలే కుల లింగ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన మహెూన్నత వ్యక్తి అని, అనగారిన వర్గాల మహిళల విద్య కోసం, మహిళల విద్య అణిచివేత ధోరణికి వ్యతిరేకంగా పోరాటం చేశారని, భారత దేశంలో మొట్టమొదటి పాఠశాల ఏర్పాటు చేసి మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా ఎన్నో సేవలు చేశారని గుర్తు చేశారు.. ఈ జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ కందికట్ల మధుసూదన్ , ఉప సర్పంచ్ బక్కతట్ల రాజు , వార్డు సభ్యులు తాళ్లపల్లి లలిత శ్రీనివాస్ , నల్లగాష హరీష్ , ఏక్ కుమార్ , గిరవెన సౌజన్య సతీష్ , పల్లె నిఖిలగౌడ్ , మాజీ సర్పంచ్ రమా రాజయ్య, మహిళా సంఘ సిఏలు గిరవేనా సునీత, తాటి కంటి వినోద పాల్గొన్నారు..



# అక్షరమే ఆయుధంగా సమాజ మార్పు పెద్దపల్లిలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి),, జనవరి 3:**
మనువాద భావజాలాన్ని ఎదిరించి అక్షరాన్నే ఆయుధంగా మలచి అణగారిన వర్గాల విముక్తికి బాటలు వేసిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు మాతా సావిత్రిబాయి పూలే అని సమతా సైనిక దళ్ (%బూణ%) తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. మార్షల్ దుర్గం నగేష్ అన్నారు.సావిత్రిబాయి పూలే 195వ జయంతి సందర్భంగా శనివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద సమతా సైనిక దళ్, ఎస్సీ-ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డా. మార్షల్ దుర్గం నగేష్ మాట్లాడుతూ, 1848లో పూణేలో బాలికల కోసం మొట్టమొదటి పాఠశాలను ప్రారంభించి దేశంలో విద్యా విప్లవానికి నాంది పలికారని గుర్తుచేశారు. కుల, లింగ వివక్ష తీవ్రంగా ఉన్న కాలంలో మహిళలకు విద్యను అందించిన ధైర్యవంతురాలు సావిత్రిబాయి పూలే అని పేర్కొన్నారు. ఆమె కేవలం ఉపాధ్యాయురాలే కాకుండా సత్యశోధక్ సమాజం ద్వారా అంటరానితనం, బాల్య వివాహాలు, వితంతువుల అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన సామాజిక సంస్కర్త అని తెలిపారు. ఎస్సీ-ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ నాయకులు ఆరెల్లి మల్లేష్, బందెల రాజశేఖర్, పెద్దపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గాండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలే ఆశయాలైన మహిళా విద్య, సామాజిక సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆమె జీవితం నేటి యువతకు ఆదర్శమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ-ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ వ్యవస్థాపకులు ఆరెల్లి మల్లేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల రాజశేఖర్, పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి ముఖేష్, పెద్దపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుడ్ల శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్టు రాజన్న, కేవీపీఎస్, సమతా సైనిక దళ్, సీఐటీయూ, ఎస్ఎఫ్ఐ నాయకులు, మహిళా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయాల్లో హెల్ప్ డెస్క్ లు

## ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జనవరి - 03 (ప్రజాజ్యోతి):**
మున్సిపల్ ఓటర్ జాబితాలో సహాయం అందించేందుకు హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేసినట్లు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలో ఇటీవల విడుదల చేసిన ఓటర్ జాబితాపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఆయా మున్సిపల్ కమిషనర్ల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఆయా మున్సిపాలిటీల పరిధిలో వార్డుల వారీగా ఓటర్ల జాబితా ఇంటి నంబర్ల ప్రతిపాదికన మున్సిపల్ కార్యాలయాల నోటీస్ బోర్డు పైన ప్రచురితం చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఎవరికైనా తమ ఓటు తమ ఇంటి నంబర్ కు అనుగుణంగా కాకుండా వేరే వార్డు లో పడినట్లైతే, వారు ఆక్షేపణలు ఆయా మున్సిపల్ కార్యాలయములో ఈ నెల 09 వ తేదీలోగా లిఖిత పూర్వకంగా ఆయా మున్సిపాలిటీల్లో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ లలో ఫిర్యాదు చేయాలని సూచించారు. అలాగే ఆయా వార్డులకు సంబంధించిన ఓటర్ జాబితా అక్కడ అందుబాటులో ఉంటుందని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. అంతకు ముందు ఇవే అంశాలపై రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి శనివారం హాజరయ్యారు.

# హుజురాబాద్ ఏసీపీ మాధవి ఆధ్వర్యంలో ఇసుక క్వారీలపై ఆకస్మిక తనిఖీలు

## అక్రమ ఇసుక రవాణాపై ఉక్కుపాదం - నాలుగు లారీల లోడ్ పరిమితి తనిఖీ




**వీణవంక, జనవరి 3 (ప్రజాజ్యోతి):**
హుజురాబాద్ ఏసీపీ మాధవి ఆధ్వర్యంలో వీణవంక మండలంలో అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణాను అరికట్టేందుకు పోలీసులు విస్తృత స్థాయిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా పోతిరెడ్డిపల్లి, కొండపాక, చల్లూరు, మల్లారెడ్డిపల్లి గ్రామాల పరిధిలోని ఇసుక క్వారీలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అలాగే రహదారులపై ప్రయాణిస్తున్న నాలుగు లారీలను ఆపి తనిఖీ చేసి, వాటిలో తరలిస్తున్న ఇసుక లోడ్ అనుమతించిన పరిమితిలో ఉందో లేదో సవివరంగా పరిశీలించారు. అనుమతి పత్రాలు, రవాణా చలానాలు, వాహన లోడ్ పరిమితి తదితర అంశాలను అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. నిబంధనలు ఉల్లంఘించినట్లయితే సంబంధిత వాహనాలపై కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని ఏసీపీ మాధవి హెచ్చరించారు. అక్రమ ఇసుక రవాణాను పూర్తిగా నియంత్రించేందుకు రెడ్డిపల్లి, చల్లూరు, కొరపల్లి, నాగారం ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండలవ్యాప్తంగా నిత్యం నిఘా కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ తనిఖీల కార్యక్రమంలో ఏసీపీ మాధవితో పాటు జమ్మికుంట సీఐ రామకృష్ణ, వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి తదితర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# కోనరావుపేట మండల మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో సన్మానం

**మున్నూరు కాపు సర్పంచులకు ఉపసర్పంచ్ లకు వార్డు సభ్యులకు చిరు సన్మానం**

**కోనరావుపేట: జనవరి.03(ప్రజా జ్యోతి) :** కోనరావుపేట మండల కేంద్రంలో మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కచ్చకాయల బాలరాజు ఆధ్వర్యంలో మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన మండల పరిధిలోని పలు గ్రామాల సర్పంచులకు ఉప సర్పంచులకు వార్డు సభ్యులకు ఘనంగా శాలువాతో సన్మానించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్నూరు కాపులు రాజకీయంగా ఆర్థికంగా బలోపేతం కావాలనీ ఏ పార్టీలో ఉన్నా కానీ ఆ పార్టీలో అత్యుత్తమ స్థాయికి పోయే విధంగా ప్రతి ఒక్కరు సహకారం చేసుకుంటూ ముందుకు నడవాలని రాజకీయ%శీ%గా మన మున్నూరు కాపులు ఎదగాలని కోరారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య



డైరెక్టర్ సాసాల మల్లారెడ్డి. మున్నూరు కాపు సంఘ సభ్యులు హాజరయ్యారు.

# రామగుండం లో కొనసాగుతున్న సానిటేషన్ స్పెషల్ డ్రైవ్

**గోదావరిఖని , జనవరి 3(ప్రజా జ్యోతి):** రామగుండం కార్పొరేషన్ లో ఆద్వర్యంలో సానిటేషన్ స్పెషల్ డ్రైవ్ కొనసాగుతుంది.రెండవ రోజు శనివారం కార్పొరేషన్ పరిధిలోని 4,5,28,29,30 డివిజన్లలో గోదావరి పుష్కర ఘాట్,గంగా నగర్ ఫ్లై ఓవర్,భీమయ్య కాలనీ,పవర్ హౌస్ కాలనీ,పాములపేట,హౌజింగ్‌బోర్డుకాలనీ,లింగాపూర్,ఇందిరమ్మ కాలనీ తదితర ప్రాంతాల్లో వీధులు ఊడ్చి శుభ్రం చేయడంతో పాటు మురుగు నీటి కాలువల్లో పూడిక తీసి తరలించారు.రామగుండం కార్పొరేషన్ కమిషనర్ జె.అరుణ శ్రీ,డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగ భూషణం,సంపత్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్,సి ఓ లు ఊర్మిళ,శ్వేత,ఎకో



వారియర్స్‌ప్రతినిధిమహేందర్,ఆర్‌పి లు పాల్గొన్నారు.ఆదివారం 1,6,7,8,24,31 డివిజన్లలో ఈ స్పెషల్ డ్రైవ్ కొనసాగుతుందని వారు తెలిపారు.

# విశ్వబ్రాహ్మణులను అన్ని విధాలుగా ఆదుకోవాలి

**ముఖ్యమంత్రికి రామగుండం ఎమ్మెల్యే వినతి**

**గోదావరిఖని , జనవరి 3(ప్రజా జ్యోతి):** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విశ్వబ్రాహ్మణులను అన్ని విధాలుగా ఆదుకోవాలని రామగుండం ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు శనివారం ఆయన హైదరాబాదులో సీఎం రేవంత్ రెడ్డిని కలిసి విశ్వబ్రాహ్మణుల సమస్యల పై వినతి పత్రం అందజేశారు.50 సంవత్సరాల వయసు పై బడిన విశ్వబ్రాహ్మణులకు పెన్షన్ ఇవ్వాలని,పుస్తె- మట్టెలు తయారీ విషయంలో కేవలం వారికే అవకాశం ఇవ్వాలని,జువెల్లరీ షాపులలో వీటిని అమ్మకుండా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.విశ్వబ్రాహ్మణులు సూక్ష్మ పరంగా(కంటిచూపు) పనులు నిర్వహిస్తారన్నారని,వీరి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని ప్రభుత్వ పరంగా ఉపాధి,భద్రతా కల్పించాలని సీఎం ను కోరారు.అందుకు సీఎం సానుకూలంగా స్పందించి



పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.రాజ్ ఠాకూర్ వెంట ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు,దానం నాగేందర్ ఉన్నారు.

# పాపయ్యపల్లెలో ఘనంగా సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలు

**పాపయ్యపల్లె గ్రామ సర్పంచ్ చెన్నవేని పరుశురాములు ఆధ్వర్యంలో**

**తంగళ్ళపల్లి జనవరి 3 (ప్రజా జ్యోతి):** పాపయ్య పల్లె గ్రామంలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు సర్పంచ్ చెన్నవేని పరుశురాములు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాపయ్య పల్లె సర్పంచ్ చెన్నవేని పరుశరాములు మాట్లాడుతూ భారతీయ సంఘసంస్కర్త ఉపాధ్యాయిని, రచయిత్రి ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన జ్యోతిరావు పూలే భార్య కుల,మత,భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి ఆధునిక విద్య ద్వారానే శ్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మి ఆమె తన భర్తతో కలిసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటి బాలికల పాఠశాలను




ప్రారంభించింది. సావిత్రిబాయి పూలే నేటి తరానికి భవిష్యత్ తరాలకి ఆదర్శప్రాయం అన్నారు. ఆమె జయంతి సందర్భంగా పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాపయ్య పల్లె సర్పంచ్ చెన్నవేని పరుశరాములు, ఉప సర్పంచ్ గోగు అనిల్,బొజ్జ రాజేంద్రప్రసాద్,బొజ్జ దేవరాజు,కొన్ని శ్రీనివాస్,సోల్ల కొమురయ్య,గంభీరావుపేట వేణు,బొజ్జ ఆంజనేయులు, గంభీరావుపేట పరుశరాములు,పాశం తిరుపతి,బొజ్జ తిరుపతి,బొజ్జ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# మేడిపల్లి భూసేకరణ భూముల్లో సాగు నిషేధం

**- పంట వేస్తే అదనపు పరిహారం శూన్యం**

**రామగిరి, జనవరి 03 (ప్రజాజ్యోతి) :**పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం మేడిపల్లి గ్రామ శివారులో ఇండస్ట్రియల్ / ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటుకు చేపట్టిన భూసేకరణలో కీలక ఆదేశాలు జారీ అయ్యాయి. భూసేకరణకు గుర్తించిన 210.27 ఎకరాల భూముల్లో ప్రస్తుత సీజన్‌లో ఎలాంటి పంటలు వేయరాదని, సాగు చేపట్టరాదని భూసేకరణ అధికారి, ఆర్డీఓ కాశబోయిన సురేష్ స్పష్టం చేశారు. అధికార ఆదేశాలను అతిక్రమించి పంటలు సాగు చేసినట్లయితే వాటికి ప్రభుత్వం నుంచి ఎలాంటి అదనపు పరిహారం గానీ, నష్టపరిహారం గానీ అందదని పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. మేడిపల్లి భూముల సేకరణ కేంద్ర భూసేకరణ చట్టం%–%2013, తెలంగాణ సవరణ చట్టం%–%2016 ప్రకారం జరుగుతోందని, జిల్లా స్థాయి సంప్రదింపుల కమిటీ సిఫారసుల మేరకు ఎకరాకు రూ.25 లక్షల చొప్పున ఏకమొత్తం ప్యాకేజీగా నష్టపరిహారం నిర్ణయించి చెల్లింపు ప్రక్రియ కొనసాగుతోందని అధికారులు తెలిపారు. భూసేకరణ పూర్తయ్యే వరకు భూముల్లో సాగు చేపట్టకూడదని భూ యజమానులు సహకరించాలని కోరారు.



# మండేపల్లి లో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి

**తంగళ్ళపల్లి జనవరి 3 (ప్రజా జ్యోతి):**తంగళ్ళపల్లి మండలం మండేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గాధగోని సాగర్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా పాఠశాలలను ధైర్యంగా నిర్వహించి బాలికల కోసం పాఠశాలలను స్థాపించారన్నారు. సావిత్రిబాయి స్వయంగా స్త్రీలలో చైతన్యాన్ని పెంపొందించేందుకు మహిళా సేవ మండల ని కూడా ప్రారంభించారు. సావిత్రి పూలే జీవితంలో ఉపాధ్యాయులకు సామాజిక కార్యకర్తలకు ఒక నిరంతర స్ఫూర్తి అని కొనియాడారు. అన్ని వర్గాల స్త్రీలు ఓనమాలు దిద్దలేని అజ్ఞానం మూఢనమ్మకాలతో రాజ్యమేలుతున్న అంధకార యుగంలో 1848 జనవరి 1న బాలికల పాఠశాలలను ప్రారంభించారు. తన కృషి వల్ల విద్య నేడు ఎందరికో ఆదర్శప్రాయంగా మారిందన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మారిందన్నారు. అనంతరం మహిళా ఉపాధ్యాయురాలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



# కొనరావుపేట పాఠశాలలో సావిత్రిబాయి పూలే 195 వ జయంతి వేడుకలు

**కొనరావుపేట: జనవరి.03(ప్రజాజ్యోతి):** కొనరావుపేట మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అజ్మీర మదన్ లాల్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 195 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే వ్యతిరేకంగా పోరాడిన మహోన్నత వ్యక్తి అని అనగారిన వర్గాల మహిళల విద్య కోసం మహిళల విద్య అణిచివేత ధోరణికి వ్యతిరేకంగా పోరాటం చేశారని భారత దేశంలో మొట్టమొదటి పాఠశాల ఏర్పాటు చేసి మొదటి మహిళా ఉపాధ్యాయులుగా ఎన్నో సేవలందించారని గుర్తు చేశారు అనంతరం మహిళ ఉపాధ్యాయురాలను శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విజయ్ కుమార్ భాస్కర్ రాము వెంకటేశం శృతి రాధా పాల్గొన్నారు.



# ఆధునిక భారతదేశ చరిత్రలో ధ్రువతార - సావిత్రిబాయి పూలే

**- సమతా ఫౌండేషన్, సమతా గ్రంథాలయ చైర్మన్ దుర్గం ప్రమీల నగేష్**

ఎన్టిపిసి,,(ప్రజా జ్యోతి), జనవరి 3: మహిళా విముక్తికి అక్షరమే ఆయుధమని విశ్వసించి, విద్యను సామాజిక విప్లవంగా మలిచిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు ఆధునిక భారతదేశ ధ్రువతార సావిత్రిబాయి పూలే అని సమతా ఫౌండేషన్, సమతా గ్రంథాలయ చైర్మన్ దుర్గం ప్రమీల నగేష్ అన్నారు. శనివారం సావిత్రిబాయి పూలే 195 వ జయంతి సందర్భంగా తన కుటుంబంతో కలిసి సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలవేసి ఘనమైన నివాళులు అర్పించారు.అనంతరం మాట్లాడుతూ మహిళలు, అణగారిన వర్గాల అభ్యున్నతికై తన జీవితాన్నే అంకితం చేసిన మహనీయురాలు ఆమె అని కొనియాడారు. 1848లో పూణేలో బాలికల కోసం భారతదేశంలోనే తొలి పాఠశాలను ప్రారంభించి, స్త్రీలకు విద్య ద్వారాలు తెరిచిన ధైర్యవంతురాలు సావిత్రిబాయి పూలే అని తెలిపారు. అప్పటి సామాజిక ప్రతిఘటనలు, అవమానాలు ఎదురైనా వెనుకడుగు వేయకుండా విద్య ద్వారానే మహిళలకు గౌరవం, స్వేచ్ఛ, సమానత్వం సాధ్యమని నిరూపించారని పేర్కొన్నారు.దళితులు, అణగారిన వర్గాలతో సహా అన్ని వర్గాల బాలికల కోసం 18కు పైగా పాఠశాలలను స్థాపించి, మహిళలను ఉపాధ్యాయులుగా తీర్చిదిద్దిన ఘనత ఆమెకే దక్కుతుందని తెలిపారు. మహిళా హక్కులు, విద్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పించేందుకు 'మహిళా సేవా మండల్'ను స్థాపించి, భారతీయ స్త్రీవాద ఉద్యమానికి పునాది వేసిన నాయకురాలిగా సావిత్రిబాయి పూలే నిలిచారని చెప్పారు.బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడటం, వితంతు




పునర్వివాహాలను ప్రోత్సహించడం, అంటరానితన నిర్మూలన కోసం తన ఇంటి బావిని దళితులకు అందుబాటులోకి తెరవడం వంటి సంస్కరణాత్మక చర్యలతో సమాజాన్ని చైతన్యవంతం చేశారని దుర్గం ప్రమీల నగేష్ గుర్తు చేశారు. తన రచనల ద్వారా సామాజిక అసమానతలపై గళం విప్పి, మహిళలకు ఆత్మవిశ్వాసం నింపారని తెలిపారు.భర్త మహాత్మ జ్యోతిరావ్ పూలేతో కలిసి సత్యశోధక్ సమాజ్ ఉద్యమంలో కీలక పాత్ర పోషిస్తూ, సామాజిక సమానత్వ సాధనకు దారిచూపిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని అన్నారు. ఆమె ఆలోచనలు, ఆశయాలు నేటికీ సమాజానికి మార్గదర్శకమని, ప్రతి మహిళ విద్యను ఆయుధంగా చేసుకుని ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా, దుర్గం నగేష్, ఉపాధ్యాయినిలు తులసి, బేబీరాణి, జోష్ణ శ్రీ, సైనిక్ సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

# పెరిక కులస్తుల సంఘం అధ్యక్షులుగా అక్కల నారాయణ

**నియామకపు ఉత్తర్వులు అందజేసిన జిల్లా అధ్యక్షులు**

**మండల కుల బాంధవులకు కృతజ్ఞతలు తెలిపిన అక్కల నారాయణ**

ముత్తారం జనవరి, 03 (ప్రజాజ్యోతి): మండలంలోని పెరిక కులస్తుల సంఘం మండల అధ్యక్షులుగా ఖమ్మం పల్లి గ్రామానికి చెందిన అక్కల నారాయణ నియమితులయ్యారు. ఈ మేరకు పెరిక కుల సంఘం జిల్లా అధ్యక్షుడు గోవిందుల ఆనంద్ ఆయనకు నియామకపు ఉత్తర్వులు అందజేశారు. తనను నియమించినందుకు పెరిక కుల సంఘం జిల్లా అధ్యక్షుడు గోవిందుల ఆనంద్, ఉపాధ్యక్షుడు అల్లం



తిరుపతి, సోషల్ మీడియా కన్వీనర్ దొమ్మటి రాజులకు అక్కల నారాయణ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా అక్కల నారాయణ మాట్లాడుతూ పెరిక కుల సంఘ అభివృద్ధికి, కుల బాంధవులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం స్పందిస్తూ పెరిక కులస్తుల సంక్షేమం కోసం జిల్లా కమిటీ, రాష్ట్ర కమిటీ లతో కలిసి పనిచేస్తూ ముందుకు సాగుతానని చెప్పారు.

# ఆర్జీ-3 ఏరియాలో అనుమానాస్పద కదలికలు

**- సరుకు అక్రమ తరలింపు జరిగిందన్న ప్రచారం- విజిలెన్స్ ఎంక్వైరీలో బయటపడేనా**

రామగిరి, జనవరి 03 (ప్రజాజ్యోతి) : ఆర్జీ%-%3 ఏరియా పరిధిలో ఇటీవల అనుమానాస్పద పరిణామాలు చోటు చేసుకున్నాయన్న ప్రచారం జోరుగా వినిపిస్తోంది. గడిచిన వారం రోజుల క్రితం ఏరియాలో విజిలెన్స్ అధికారులు పర్యటించిన నేపథ్యంలో, కొన్ని విభాగాల్లో నిఘా పెంచినట్లు సమాచారం. ఈ తనిఖీల సందర్భంగా స్టోర్ (స్టాక్) విభాగానికి సంబంధించిన అంశాలపై అధికారుల దృష్టి పడినట్లుగా తెలుస్తోంది. స్టోర్‌లో భద్రపరచాల్సిన కొన్ని కీలక సరుకులను నిబంధనలకు విరుద్ధంగా బయటకు తరలించిన ఘటన జరిగిందని, ఈ విషయం బయటికి పొక్కడంతో సంబంధిత వర్గాలు అప్రమత్తమై, పరిస్థితి చేజారుతున్నదని గ్రహించిన వెంటనే, ఆ సరుకును తిరిగి యథాస్థానంలో చేర్చినట్లు చర్చ నడుస్తోంది. అయితే, సరుకు ఎప్పుడు బయటకు వెళ్లింది? ఎవరి ఆదేశాలపై తరలించారు? ఎంతకాలం ఎక్కడ ఉంచారు? అన్న ప్రశ్నలకు ఇప్పటికీ స్పష్టత రావడం లేదని ఆ చర్చల సారాంశం. ఈ వ్యవహారంపై విజిలెన్స్ అధికారులు స్టోర్ రిజిస్టర్లు, స్టాక్



ఎంట్రీలు, గేట్ పాస్ వివరాలు, రవాణా సమాచారం, సీసీటీవీ ఫుటేజ్‌లను పరిశీలిస్తున్నారని ప్రచారం జరుగుతోంది. విజిలెన్స్ పర్యటన అనంతరం ఆర్జీ%-%3 కార్యాలయాల్లో ఒక్కసారిగా అలజడి నెలకొందని, కొంతమంది అధికారుల్లో ఆందోళన స్పష్టంగా కనిపిస్తోందన్న మాట వినిపిస్తోంది. సరుకు తరలింపు వెనుక ఎవరు ఉన్నారు? ఇందులో మరెవరైనా పరోక్షంగా పాత్ర వహించారా? అన్న కోణాల్లో విచారణ జరగొచ్చని అంటున్నారు. ఈ వ్యవహారం లోతుగా తవ్వితే ఆర్జీ%-%3లో ఇప్పటివరకు బయటకు రాని మరికొన్ని అంశాలు వెలుగులోకి వచ్చే అవకాశముందన్న అభిప్రాయాలు కార్మిక వర్గాల నుండి వ్యక్తమవుతున్నాయి. కాగ విజిలెన్స్ వారి తదుపరి చర్యలపై ఇప్పుడు అంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్న పరిస్థితి నెలకొంది.

# సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగించాలి

**- మాజీ జెడ్పీటిసి మూల సరోజనరెడ్డి**



మంథని, జనవరి 03 (ప్రజాజ్యోతి): సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని ఆమె ఆశయాలను కొనసాగిస్తు ఆమె బాటలో నడవాలని విద్యార్థినిలకు :మాజీ జెడ్పిటిసి మూల సరోజనరెడ్డి పిలుపునిచ్చారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మంథని పట్టణంలోని గర్ల్స్ కళాశాలలో శనివారం మహిళా లెక్చరర్లు ఝాన్సీ, శ్రీదేవి, సబిత, మౌనికను శాలువతో సన్మానించారు. అనంతరం సామాజిక సేవలో సావిత్రిబాయి పూలే అనే అంశంపై వ్యాసరచన పోటీల్లో విజేతలుగా నిలిచిన ప్రథమ బహుమతి బి శ్రీ లాలిత్య హెచ్ఇసి ఫస్ట్ ఇయర్, ద్వితీయ బహుమతి పెండ్యాల శ్రీనిధి ఎంపీసీ సెకండ్ ఇయర్, తృతీయ బహుమతి కె అభినయ హెచ్ఈసి సెకండియర్ విద్యార్థినులకు శాలువాతో సన్మానించి మెమొంటోలు ప్రధానం చేశారు. మూల సరోజన మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతదేశం మొట్టమొదటి ఉపాధ్యాయురాలు అని సంఘ సంస్కర్త కవయిత్రి మహిళలకు చదువు నేర్పిన చదువుల తల్లి అని పేర్కొన్నారు. అనేక పాఠశాలలు నెలకొల్పి మహిళలకు విద్యను అందించారని, వితంతు వివాహాలను ప్రోత్సహించారని, బాల్య వివాహాలను రూపుమాపారని, అనాధ, ప్లేగు వ్యాధిగ్రస్తులకు సేవ చేసిన గొప్ప మానవతావాది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్ జేఏసీ నాయకుడు బెజ్జంకి డిగంబర్ కళాశాల లెక్చరర్స్ బి శ్రీధర్ రావు, రావుల తిరుమల్, ,ఎల్ఆర్కే రాజేశ్వరరెడ్డి, సిహెచ్ నగేష్, అధిక సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.

# పిఎంజెవైబి చెక్కులు బాధితులకు పంపిణీ

**ప్రతి ఒక్కరూ ఇన్సూరెన్స్ చేయించుకోవాలి**

**బ్యాంకు మేనేజర్ శ్యాం కుమార్**



ధర్మారం,జనవరి 3(ప్రజా జ్యోతి న్యూస్):. ప్రధానమంత్రి జీవనజ్యోతి యోజన బీమా చెక్కులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నర్సింగాపూర్ బ్రాంచ్ మేనేజర్ వేల్పుకొండ శ్యామ్ కుమార్,అసిస్టెంట్ మేనేజర్ బంద.ప్రహస్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు చెక్కులు అందజేశారు. ధర్మారం మండల పత్తిపాక గ్రామానికి చెందిన ఎదుల్ల. వినోద్ (49),నర్సింగాపూర్ గ్రామానికి చెందిన కొంపెల్లి. భూమయ్య(54) అనారోగ్యంతో చనిపోయారు.వీరు ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ద్వారా సమావేశం నిర్వహించినపుడు గతంలో ప్రధానమంత్రి జీవనజ్యోతి యోజన బీమా పథకంలో రూ.436/- ప్రమాద బీమా చేసుకున్నారు.రెండు కుటుంబాలకు ఒక్కొక్కరికి 2లక్షల చొప్పున భీమ వర్తించగా,ఇద్దరి కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి రెండు లక్షల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఇన్సూరెన్స్ అవసరమని అన్నారు. ప్రతి ఒక్కరూ తప్పకుండా ఆరోగ్య భీమా చేయించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్థిక అక్షరాస్యత సభ్యులు సుజాత, జ్యోతి,రాకేష్, బ్యాంకు సబ్ స్టాఫ్ ముత్యాల రమేష్,బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సామాజిక విప్లవకారిణి సావిత్రిబాయి పూలే

## భారత దేశంలో మహిళలకు చదువులు చెప్పిన మహనీయులు సావిత్రి బాయి పూలే

### ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి కుర్ర రాకేష్, మంద అనిల్ కుమార్



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జనవరి 3 (ప్రజాజ్యోతి):** ఏఐఎస్ఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా సమితి ఆధ్వర్యంలో శనివారం చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 194వ జయంతి పునస్కరించుకొని సహస్ర జూనియర్ కళాశాలలో సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి కుర్ర రాకేష్, మంద అనిల్ కుమార్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే 1831 జనవరి 3న మహారాష్ట్ర లోని నైగావ్ లో జన్మించారు. ఆమె భారత దేశపు మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త మరియు సామాజిక ఉద్యమకారుని భర్త జ్యోతిరావు పూలే తో కలిసి మహిళా విద్యకు అంటరానితన నిర్మూలనకు సామాజిక సమానత్వానికి కృషి చేశారు. 1848 లో భారతదేశపు మొట్టమొదటి మహిళా విద్యావేత్తగా సావిత్రిబాయి పూలే తన పేరును చరిత్రలో లిఖించుకున్నారు బాలికలకు మరియు నిమ్న కులాల పిల్లలకు విద్యను నిషేధించే సామాజిక నిబంధనలు ఉన్న సమయంలో ఆమె పూణేలో బాలికల కోసం ఒక పాఠశాలను ప్రారంభించింది తన భర్త జ్యోతిరావు పూలేతో కలిసి ఆమె ఈ అణిచివేత సాంప్రదాయలను ధైర్యంగా సవాలు చేసింది. స్త్రీ జాతి ఆణిముత్యం కరుడుగట్టిన బ్రాహ్మణిజం కబంధహస్తాల నుంచి స్త్రీ జాతి విముక్తి కల్పించిన మహా సంకల్పి మాతృమూర్తి..స్త్రీ బయటకు వెళ్లాలంటే పరదా వేసుకోవాలని శాసించిన సమాజాన్ని చీల్చి సమస్త భారత మహిళా లోకానికి స్వేచ్ఛా, స్వాతంత్రాలు మానవి సావిత్రిబాయి. అవమానాలను ధిక్కరించి అనుగారిన ఆడపిల్లలకు అక్షరాలు నేర్పించిన భారతదేశ మొట్టమొదటి ఉపాధ్యాయురాలు, విద్యతోనే వనితకు విముక్తి సాధ్యమన్న సామాజిక ఉద్యమకారిణి నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన సంఘ సంస్కర్త, రచయిత్రి, స్త్రీల విద్య అభివృద్ధికి, కృషిచేసిన,ధారాదీపం, విద్య క్రాంతి రేఖ ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి బ్రాహ్మణీయ కులతత్వ సాంస్కృతి, మత వ్యవస్థలపై యుద్ధం ప్రకటించిన వ్యక్తులు జ్యోతిరావు పూలే ఆయన భార్య సావిత్రిబాయి అని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా గర్ల్స్ కన్వీనర్ వేముల అక్షయ,కో కన్వీనర్ శ్రీహరిక మరియు జిల్లా ఉపాధ్యక్షులు పెండెల ఆదిత్య ,జిల్లా సమితి నాయకులు మంద నిఖిల్, రాణి,శ్రీజ, అశ్విత, లాస్మిన్,శ్రీవాణి,నిఖిత మరియు సహస్ర జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# కొండగట్టుకు బయలుదేరిన జనసేన నాయకులు



**వేములవాడ, జనవరి 3:ప్రజ జ్యోతి:** కొండగట్టు అంజన్న ఆలయ అభివృద్ధిలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంజూరు చేసిన రూ.35 కోట్ల 19 లక్షలతో చేపట్టనున్న అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమానికి జనసేన నాయకులు బయలుదేరారు. ఈ సందర్భంగా వేములవాడ పట్టణ జనసేన ఇన్‌చార్జి నేరెళ్ల నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు,కార్యకర్తలుకొండగట్టుకు తరలివెళ్లారు. ఆలయఅభివృద్ధికిప్రభుత్వంకేటాయించిననిధులుభక్తులకుమరింతసౌకర్యాలుకల్పించనున్నాయనివారుపేర్కొన్నారు. శంకుస్థానకార్యక్రమంవిజయవంతంకావాలని,ఆలయఅభివృద్ధివేగగా పూర్తవ్వాలనిఈసందర్భంగానాయకులు ఆకాంక్షించారు.

# వీణవంకలో వాసవి క్లబ్స్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం ఘనంగా నిర్వహణ



**వీణవంక, జనవరి 3 ( ప్రజాజ్యోతి ):** శనివారం వీణవంక పట్టణంలోని శివాలయంలో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో వాసవి క్లబ్ వీణవంక, వాసవి క్వీన్స్ వనిత క్లబ్ వీణవంక నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం భక్తి శ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ వీణవంక అధ్యక్షులుగా అల్లెంకి రమేష్, వాసవి క్వీన్స్ వనిత క్లబ్ అధ్యక్షురాలిగా రామిడి విజయలక్ష్మి ప్రమాణ స్వీకారం చేశారు. ప్రధాన కార్యదర్శులుగా అల్లెంకి సాంబమూర్తి, రామిడి మాధవి, కోశాధికారులుగా చందా రవీందర్, మంచాల ఉమాదేవి బాధ్యతలు స్వీకరించారు. అలాగే గంగారం గ్రామ సర్పంచుగా ఎన్నికైన తనుకు సంధ్య%-%సందీప్ దంపతులను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ సిరిపురం రాజేశ్, జిల్లా గవర్నర్ పుల్లూరి బాలమోహన్, రీజియన్%-%5 ఇంచార్జ్ వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ (మల్టిపుల్) పవిత్రం శ్రీనివాసు, జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లెంకి ప్రదీప్ హాజరయ్యారు. అలాగే వైస్ గవర్నర్లు తంగళ్ళపల్లి రాజభాస్కర్, కేశెట్టి సంతోష్ కుమార్, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్లు గంప సురేందర్, అయిత రమాదేవి, వీణవంక మండల ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు, వాసవి క్లబ్ రీజియన్ చైర్పర్సన్ రామిడి శ్రీనివాస్ పాల్గొన్నారు. జిల్లా క్యాబినెట్ సెక్రెటరీలు ఆకినపల్లి శ్రీనివాసు, గందె ప్రవీణ్ కుమార్, అయిత సుధాకర్, సుద్దాల శ్రీనివాసు, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్లు రావికంటి మధుబాబు, వ్యాంసాని రమేష్, రావికంటి నీలకంఠం, రీజియన్ సెక్రెటరీ గుండా కేదారీ, జోన్ చైర్పర్సన్లు చిట్టుమల్ల హరిబాబు, అయితు రమేష్, స్వామిశెట్టి అఖిలాండం పాల్గొన్నారు. అదేవిధంగా కరీంనగర్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కన్నా కృష్ణ, ఆర్యవైశ్యులు, వాసవీయన్లు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. నూతన కార్యవర్గం సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టాలని పలువురు వక్తలు ఆకాంక్షించారు.

# తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే

### పత్తిపాక సర్పంచ్ మందాల శ్రావణి హరీష్



**ధర్మారం,జనవరి3(ప్రజా జ్యోతి న్యూస్):** బారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయిని సావిత్రీ బాయి పూలే జీవితం మనందరికీ ఆదర్శమని వారు చూపిన బాటలో పయనిద్దామని ధర్మారం మండలం పత్తిపాక గ్రామ సర్పంచ్ మందాల శ్రావణి హరీష్ అన్నారు. శనివారం పత్తిపాక ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన రాష్ట్ర మహిళా ఉపాధ్యాయ దినోత్సవంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ....సావిత్రీ బాయి పూలే పూణేలో బాలికల కోసం ఒక పాఠశాలను ప్రారంభించారు. ఆమె భారతదేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా మారిందని,ఆమె దళితులు, నిమ్న కులాల మహిళలు,అంటరాని బాలికల కోసం పాఠశాలలను ప్రారంభించిందన్నారు. ఆమె బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రచారాలకు నాయకత్వం వహించిందని,వితంతు పునర్వివాహాలకు మద్దతు ఇచ్చిందన్నారు. సావిత్రీ బాయి పూలే చిత్రపటానికి పూలమాల సమర్పించారు. అనంతరం పాఠశాలలో విద్యావాలంటీర్ లు గా ఉత్తమ సేవలు అందిస్తున్న చెక్కపల్లి అరుణశ్రీ, రెషవేణి అలేఖ్యను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న,ఉపాధ్యాయులు సిరిపురం సునిల్, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ ఎదుల్ల ప్రేమ్ సాగర్,పురోహితులు విజయగిరి బ్రహ్మచారి, పాఠశాల సిబ్బంది ఎదుల్ల అంజలి తదితరులు పాల్గొన్నారు.

# యుపిఎస్ గుండారం పాఠశాలలో పాలకవర్గానికి సన్మానం

### ఎంఈఓ కృష్ణ హరి సావిత్రిబాయి పూలే జన్మ దిన వేడుకల

**ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 3 ప్రజా జ్యోతి:** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గుండారం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో శనివారం ఉదయం 10:30 గంటలకు నూతనంగా ఎన్నికైన ముడావత్ సరోజ చంద్రునాయక్, ఉపసర్పంచ్ జెట్టి కిషన్ మరియు వార్డు సభ్యులను మండల విద్యాధికారి జి.కృష్ణహరి ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. శ్రీనివాస్ ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ గారు మాట్లాడుతూ గ్రామం లో పాఠశాల అభివృద్ధికి మొదటి ప్రాధాన్యత గా భావించి గ్రామంలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పాఠశాలలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానని తెలపడం జరిగింది. మరియు గత రెండు సంవత్సరాలుగా గుండారం గ్రామముకు ప్రత్యేక అధికారిగా సేవలందించినందుకు గాను ఎల్లారెడ్డిపేట మండల విద్యాధికారి గారికి సన్మానం చేయడం జరిగింది. అనంతరం మాతా సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా పాఠశాలలోని ఉపాధ్యాయినులను శాలువాతో సన్మానం చేయడం జరిగింది.



# రేగడి మద్దికుంట పంచాయతీ కార్యదర్శి సస్పెండ్

## 4.17 లక్షల నిధులు నిబంధనలకు విరుద్ధంగా పంచాయతీ నిధుల దుర్వినియోగం

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సుల్తానాబాద్ జనవరి 3 (ప్రజాజ్యోతి) :** సుల్తానాబాద్ మండలం రేగడి మద్దికుంట గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డ పంచాయతీ కార్యదర్శి కే. శ్రీనివాస్‌ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. మొత్తం 4 లక్షల 17 వేల 175 రూపాయల పంచాయతీ నిధులను సొంత అవసరాలకు వినియోగించినట్లు విచారణలో తేలడంతో ఈ చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వివరాల ప్రకారం2024-%25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రేగడి మద్దికుంట గ్రామంలో ఇంటి పన్నుగా 6,31,057 వసూలు చేయగా, అందులో కేవలం 3,87,382 మాత్రమే ఎస్‌టీఓ ఖాతాలో జమ చేయడం జరిగింది. మిగిలిన 2,43,675 రూపాయలను దుర్వినియోగం చేసినట్లు గుర్తించారు. ఈ అంశంపై నవంబర్ 6న జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయంలో విచారణ నిర్వహించగా, 10 రోజులలో పెండింగ్ మొత్తం చెల్లిస్తానని కార్యదర్శి హామీ ఇచ్చినప్పటికీ అమలు చేయలేదని కలెక్టర్ తెలిపారు. అనంతరం సుల్తానాబాద్ మండల పంచాయతీ అధికారి నిర్వహించిన విచారణలో, మల్టీ పర్పస్ వర్కర్ల జీతాల కోసం 2,56,500 వసూలు చేసి, అందులో 2,18,000 మాత్రమే చెల్లించగా, మిగిలిన 38,500 దుర్వినియోగం చేసినట్లు తేలింది. అదేవిధంగా టి-ఎస్ బీ పాస్ ఖాతా నుంచి మరో 1,35,000ను నిబంధనలకు విరుద్ధంగా వినియోగించినట్లు విచారణలో నిర్ధారణ అయింది. ఈ మొత్తం కలిపి 4,17,175ను అక్రమంగా వినియోగించినట్లు స్పష్టమైందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పంచాయతీ కార్యదర్శి కే. శ్రీనివాస్‌ను వెంటనే సస్పెండ్ చేస్తూ, విచారణ పూర్తయ్యే వరకు హెడ్‌క్వార్టర్‌ను విడిచి వెళ్లరాదని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. పంచాయతీ నిధుల విషయంలో ఎలాంటి అక్రమాలకు తావులేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.

# యూరియా యాప్ తీసుకొచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మరోసారి మోసం

## - రైతులకు యూరియా అందించడంలో ప్రభుత్వం విఫలం

## - బిఆర్ఎస్ మండల నేతలు

**ముస్తాబాద్, జనవరి 3 ( ప్రజా జ్యోతి ):** ముస్తాబాద్ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయంలో రైతుబందు మాజీ అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్ రావు, మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు యూరియా అందించడంలో మరోసారి విఫలమైందని. యూరియా ఆప్ పేరుతో మరోసారి మోసం చేసే ప్రయత్నం చేస్తుందని, ప్రభుత్వం పోయిన వర్షాకాలం పంటకు రైతులకు సరైన సమయంలో యూరియా అందించపోవడంతో పంట దిగుబడి రాక నష్టపోవడం జరిగింది. ఈసారి కూడా మళ్లీ రైతులు యూరియా కొరకు పిఏసిఎస్ సెంటర్ ల దగ్గర, షాపుల దగ్గర లైన్లు కట్టడం వల్ల మరోసారి ప్రభుత్వ వైఫల్యం బయటపడుతుందని, భయపడి యూరియా యాప్ పేరుతో కాంగ్రెస్ రైతుల్ని వంచించే ప్రయత్నం చేస్తున్నది. పేద, మధ్యతరగతి, చిన్న సన్నకారు రైతులకు స్మార్ట్ ఫోన్ లు లేక, అవి ఉన్నా కొంతమందికి వాడరాక ఈరోజు ఈ యాప్ లో యూరియా బుక్ చేసుకోవడం రాక తీవ్రంగా ఇక్కట్లు పడుతున్నారు. ప్రభుత్వము వెంటనే అప్ ఆలోచనను విరమించుకొని, రైతులందరికీ యూరియా సక్రమంగా అందుబాటులోకి తీసుకువచ్చి, యూరియా అందించాలి. లేని పక్షంలో బీఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన ప్రభుత్వంపై మరోసారి యూరియా పోరాటం చేయడానికి సిద్ధమౌతామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు ఎద్దండి నర్సింహారెడ్డి, నూతన సర్పంచులు మాచెట్టి లచయ్య, చిగురు నరేష్, బొమ్మెన ఆంజనేయులు, కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్, యూత్ మండల అధ్యక్షుడు శీలం స్వామి, విద్యార్థి విభాగం మండల అధ్యక్షుడు యండి. నవాజ్, గూడూరి భరత్, కొప్పు లక్ష్మణ్, ఎనగందుల నర్సింలు, ఎండి జహంగీర్, చిలువేరి ప్రశాంత్, దినేష్, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.



# మావోయిస్టు రాష్ట్ర కమిటీ సభ్యుడు కంకణాల రాజిరెడ్డి దంపతుల లొంగుబాటు



**కాల్వ శ్రీరాంపూర్ జనవరి 3 (ప్రజా జ్యోతి):** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని. కిష్టంపేట్ గ్రామానికి చెందిన కంకణాల రాజిరెడ్డి మావోయిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఆయన సతీమణి ఈశ్వరి డి.వి .సీ.ఎం. హోదాలో తెలంగాణ డిజిపి. శివధర్ రెడ్డి ముందు. పలువురు మావోయిస్టు పార్టీ నాయకులతో కలిసి. ఆయుధాలతో శనివారం రోజున లొంగిపోయారు. ఈయన లొంగుబాటుతో మండలంలో తీవ్ర చర్చ నెలకుంది. కంకణాల బాల్రెడ్డి ఈరమ్మ దంపతులకు. ఆరుగురు సంతానం. ఇందులో ఇద్దరు కూతుర్లు. నలుగురు కుమారులు. ఇందులో మావోయిస్టు పార్టీలోకి వెళ్లి లొంగిపోయిన రాజిరెడ్డి చిన్నవాడు. పెద్దవాడు కంకణాల మల్లారెడ్డి. రెండో కుమారుడు కంకణాల.మల్లారెడ్డి. వీరిరువురు మృతి చెందారు. మూడో కుమారుడు కొండారెడ్డి ఉన్నారు నాలుగో కుమారుడు రాజిరెడ్డి చిన్నవాడుతండ్రి బాల్రెడ్డి గతంలో మృతి చెందాడు. తల్లి వీరమ్మ. వృద్ధాప్యంతో బాధపడుతూ ఉంది. ఈయన తన స్వగ్రామమైన కిష్టంపేట్. సమీప గ్రామమైన మోట్లపల్లి. మండల కేంద్రమైన శ్రీరాంపూర్ లో పదో తరగతి వరకు చదివాడు. సుమారు 20 సంవత్సరాల క్రితం మావోయిస్టు పార్టీకి ఆకర్షితులై అజ్ఞాతంలోకి వెళ్లి అంచలంచలుగా రాష్ట్ర కమిటీ నాయకుడు గా ఎదిగారు. కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాగర్ దెబ్బకు అతులంకుతులమై. ప్రస్తుత పరిస్థితుల్లో ఉన్న. టెక్నాలజీ దాడికి. సాయుధ పోరాటం చేయలే మని. అనారోగ్యం కారణంగా . ప్రభుత్వం. ఏర్పాటు చేస్తున్న. పునరావృత కార్యక్రమాలతో. లొంగిపోతున్నట్లు ఆయన తెలిపారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు




**జమ్మికుంట,జనవరి03 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం జాతీయ సేవా ఫథకం ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమేష్ హాజరై సావిత్రి బాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సావిత్రిబాయి మొదటి మహిళా టీచర్ గా మహిళల అభ్యున్నతికి పనిచేశారని అన్నారు. ఆమె స్ఫూర్తితో మహిళలు ఉన్నత విద్య ను అభ్యసించి సమాజ అభివృద్ధి కి పాటుపడాలని కోరారు.. కళాశాల లోని మహిళ అధ్యాపకులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఎంబాడి రవి, లోఖండే రవిందర్, అకడమిక్ కో-ఆర్డినేటర్ డాక్టర్ రాజేంద్రం , స్టాఫ్ సెక్రటరి డాక్టర్ గణేష్, అధ్యాపకులు డాక్టర్ మాధవి, డాక్టర్ శ్యామల, ఉమాకిరణ్, రాజకుమార్ , కిరణ్ కుమార్ శ్రీనివాస్ రెడ్డి , మమత, డాక్టర్ సుష్మ, డాక్టర్ రవిప్రకాశ్, డాక్టర్ శ్రీనివాస్, సినియర్ అసిస్టెంట్ తిరుపతి, రమేష్, అనుషా, ప్రశాంత్, సాయి , విద్యార్థులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చర్యలు

## కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం



**కరీంనగర్ బ్యూరో, జనవరి 3( ప్రజాజ్యోతి):** కమీషనరేట్ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ చర్యల దృష్ట్యా నియమ నిబంధనలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సంబంధిత ఏసీపీ ల నుంచి అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ఊరేగింపులను నిర్వహించకూడదని తెలిపారు. అనుమతులు లేకుండా ఎటువంటి సభలు సమావేశాలు,ర్యాలీలు నిర్వహించకూడదని సంబంధిత అధికారుల నుండి అనుమతులు తప్పనిసరి అని తెలిపారు అనుమతుల కోసం దరఖాస్తు చేయడం ద్వారా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అట్టి కార్యక్రమానికి తగిన విధంగా పోలీసు శాఖ భద్రతాపరమైన చర్యలు చేపడుతుంది అన్నారు. ఈ చట్టం అమలులో వుండగా ఇతరులను గాయపరిచే విధంగా ఉండే వస్తువులు, మారణాయుధాలను ధరించి సంచరించకూడదు. రోడ్లు, ప్రజలకు ఉపయోగపడే ఇతర స్థలాల్లో జనాన్ని సమీకరించకూడదన్నారు. ఈ ఉత్తర్వులు ఈనెల 31 వరకు అమల్లో ఉంటాయని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడే వారిపై హైదరాబాద్ నగర పోలీస్ చట్టం, 1348 ఫసలీ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ తెలిపారు.

# కనగర్తి లో యూరియా కోసం క్యూ కట్టిన రైతులు





**కొనరావుపేట: జనవరి.03(ప్రజా జ్యోతి):** కొనరావుపేట మండలం కనగర్తి లో యూరియా కోసం రైతులు క్యూ కట్టారు కోనరావుపేట సింగిల్ విండో ఆధ్వర్యంలో వచ్చిన 440 బస్తాలను రైతుల పట్టాదారు పాసుబుక్కు ఆధార్ కార్డుల ద్వారా నమోదు చేసుకొని పంపిణీ చేశారు ఒక ఎకరానికి ఒక బస్తా చొప్పున గరిష్టంగా ఐదు బస్తాల వరకు అందజేశారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

కొనరావుపేటబీ జనవరి.03(ప్రజా జ్యోతి):. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని పోలీసులు అన్నారు శనివారం మండలంలోని అన్ని గ్రామాలలో గోడ పోస్టర్లను ఆవిష్కరించారు సైబర్ నేరాలు పై ప్రతి ఒక్కరికి తెలవాలని మీ ఫోన్ ఓటిపి ఎవరికి చెప్పవద్దని ఎందరో అవగాహన లేక డబ్బులు పోగొట్టుకుంటున్నారని సైబర్ నేరాల లో మోసపూరితమైన సంఘటనలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని పోలీస్ లు అన్ని గ్రామాలలో అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ అజయ్. సంధ్య రాణి



## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



**కోరుట్ల, జనవరి 03 ప్రజాజ్యోతి:**
ఆధునిక విద్యా భారతి వైతాళికురాలు, దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని కోరుట్ల పట్టణంలోని అంబేద్కర్ నగర్లో ఉన్న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించినట్లు కార్యక్రమ నిర్వాహకులు చెట్టు పెల్లి లక్ష్మణ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలే దేశ తొలి ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త, రచయిత్రి అని అన్నారు. నిమ్న వర్గాల అభ్యున్నతి, ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధి కోసం ఆమె భర్త జ్యోతిరావు పూలేతో కలిసి ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు. 1848 జనవరి 1న పూణేలో బాలికల కోసం మొట్టమొదటి పాఠశాలను ప్రారంభించి స్త్రీ విద్యకు బాటలు వేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని అన్నారు.ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమని విశ్వసించి, నూతన సమాజ నిర్మాణం కోసం ప్రాణాలను సైతం పణంగా పెట్టి పోరాటం చేసిన ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే అని లక్ష్మణ్ పేర్కొన్నారు. సమాజంలోని కొందరు ఆమెను కేవలం జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే గుర్తిస్తారని, కానీ ఆమె ఆధునిక భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా చరిత్రలో నిలిచిపోయారని అన్నారు.1831 జనవరి 3న మహారాష్ట్రలోని నైగాన్ ప్రస్తుత సతారా జిల్లా లో జన్మించిన సావిత్రిబాయి పూలే 1897 మార్చి 10న ఈ లోకాన్ని విడిచారని తెలిపారు.ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ నాయకులు వొద్నాల శ్రీనివాసరావు, మంగ సాయి నిఖిల్, సామల్ల దశరథం, తరి లక్ష్మణ్, చిట్యాల గంగారాం తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల పట్టణ యూత్ కాంగ్రెస్ నియామకాలు

**కోరుట్ల,జనవరి 03 ప్రజాజ్యోతి:**
కోరుట్ల పట్టణ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ఎండి. మజీద్ అబ్బు, కార్యదర్శిగా ఎండి. జకీర్ ను నియమించారు. ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ భాను, రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు బీరం రాజేష్ ఆదేశాల మేరకు ఈ నియామకాలు జరిగాయని కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెంట ప్రణయ్ తేజ తెలిపారు. నూతనంగా నియమితులైన వారిని మెట్పల్లిలోని కొమిరెడ్డి నివాస పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొమిరెడ్డి కరం చంద్ సత్కరించి నియామక పత్రాలు అందజేశారు.



## సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు పెన్సిల్స్ పంపిణీ

**ముస్తాబాద్, డిసెంబర్ 3( ప్రజా జ్యోతి ):** సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని గూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అమ్మ అన్నపూర్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం రోజున ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికీ పెన్సిల్స్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ అధ్యక్షురాలు కుర్ర సావిత్రి పాల్గొని, సావిత్రిబాయి పూలే మహిళా విద్యకు చేసిన సేవలు



చిరస్మరణీయమని అన్నారు. బాలబాలికలందరూ విద్య ద్వారా ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ, ఇటువంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమానికి పాఠశాల ఉపాధ్యాయులు, అమ్మ ఫౌండేషన్ సభ్యులు, స్థానికులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పరిశుభ్రత పాటించకపోతే కఠిన చర్యలు తప్పవు

**- కోరుట్లలో రెస్టారెంట్లు, టిఫిన్ సెంటర్లపై మున్సిపల్ మెరుపు దాడులు**

**- పరిశుభ్రత లేని హోటళ్లకు జరిమానాలు**



**కోరుట్ల,జనవరి 03 ప్రజాజ్యోతి:**
కోరుట్ల పట్టణంలో ప్రజారోగ్య పరిరక్షణే లక్ష్యంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్ ఆదేశాల మేరకు రెస్టారెంట్లు, హోటల్స్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించారు. పరిశుభ్రత పాటించని, నిషేధిత సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగించిన యజమానులపై అధికారులు జరిమానాలు విధించారు.నాణ్యమైన ఆహారమే ప్రజలకు అందించాలి ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ,పట్టణంలోని స్వీట్ హోమ్‌లు, బేకరీలు, హోటల్స్, రెస్టారెంట్లు నిర్వహించే యజమానులు తప్పనిసరిగా పరిశుభ్రత ప్రమాణాలు పాటించాలని సూచించారు. ప్రజలకు తాజా, నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారాన్ని మాత్రమే విక్రయించాలి అని స్పష్టం చేశారు.పట్టణ పరిధిలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే తరచూ తనిఖీలు నిర్వహించి భారీ జరిమానాలతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ తనిఖీల్లో సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్,ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్,రికార్డ్ అసిస్టెంట్ జగదీష్,వార్డ్ ఆఫీసర్లు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## నవ్య బాలికల జూనియర్ కళాశాలలో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు

**-ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు**



**జగిత్యాల టౌన్, జనవరి 03,ప్రజాజ్యోతి :**
జగిత్యాల పట్టణంలోని నవ్య బాలికల జూనియర్ కళాశాల లో ముందస్తు సంక్రాంతి సంబరాలలో భాగంగా విద్యార్థినులకు ముగ్గుల పోటీలు ఎంతో ఉత్సాహంగా, సంప్రదాయబద్ధంగా నిర్వహించారు సందర్భంగా కళాశాల ప్రాంగణం పండుగ వాతావరణంతో కళకళలాడింది. విద్యార్థినులు సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని సంబరాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఈ సంక్రాంతి పండుగ ప్రాధాన్యతను విద్యార్థినులకు తెలియజేయాలనే ఉద్దేశంతో నిర్వహించిన ముగ్గుల పోటీలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థినులు రంగురంగుల ముగ్గులతో తమ సృజనాత్మకతను, కళాత్మక నైపుణ్యాలను ప్రదర్శించారు. పల్లె జీవనం, రైతు సంస్కృతి, ప్రకృతి అందాలు ప్రతిబింబించే విధంగా వేసిన ముగ్గులు అందరినీ ఆకట్టుకున్నాయి.కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సంప్రదాయాలను విద్యార్థులు తెలుసుకోవడం ఎంతో అవసరమని తెలిపారు.ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతతో పాటు సాంస్కృతిక విలువలను పెంపొందిస్తాయని అన్నారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థినులకు కళాశాల కరస్పాండెంట్ శ్రీపాద నరేష్,ప్రిన్సిపాల్ గాలిపెల్లి ఈశ్వర్ కుమార్ బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థినులు పాల్గొన్నారు.

# మహిళల అభ్యున్నతికి సావిత్రి బాయి పూలే కృషి మరువలేనిది

## సర్పంచ్, గొల్లపెల్లి మల్లేష్ గౌడ్

**ఎండపల్లి,జనవరి 3 (ప్రజా జ్యోతి):** సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు శనివారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మండలంలోని గుల్లకోట లో గ్రామ పంచాయతీ ప్రాంగణంలో సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్ , ఆధ్వర్యంలో నిర్వహించిన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి,,ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు , అనంతరం సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ,మహిళల అభ్యున్నతికి సావిత్రిబాయి పూలే కృషి మరువలేనిదన్నారు. ఆడపిల్లలకు విద్య నేర్పించడం లో ఆమె ముందున్నారని కొనియాడారు. మొట్టమొదటి ఉపాధ్యాయురాలిగా సావిత్రీబాయి పని చేశారని మహిళల సాధికారతకు నిలువెత్తు రూపం సావిత్రిబాయి పూలే అని,భారతదేశంలో మహిళా విద్యకు పెద్దపీట వేస్తూ అట్టడుగు వర్గాలకు చెందిన స్త్రీలు చదువుకునేందుకు ఆమె పాఠశాలలు ప్రారంభించి తన భర్తతో కలిసి సత్యశోధక సమాజాన్ని స్థాపించి బాల్య వివాహాల నిర్మూలన కు, మూఢనమ్మకాలను రూపుమాపడంలో ఎంతో శ్రమించారని పేర్కొన్నారు. ఆ మహనీయురాలి జయంతి సందర్భంగా స్మరించుకుంటూ ఘనంగా నివాళులు అర్పించారు,అనంతరం సామాజిక సేవకులు రాపోలు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, వేడుకలు జరిగాయి, అనంతరం గ్రామపంచాయతీ పాలక వర్గ సభ్యులు సామాజిక సేవకులు రాపోలు శ్రీనివాసరావు ను ఘనంగా సన్మానించారు,ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, యూత్ సభ్యులు, గ్రామస్తులు, యువత తదితరులు పాల్గొన్నారు,అలాగే గుల్లకోట గ్రామంలో యువ చైతన్య యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, ముఖ్యఅతిథిగా సర్పంచ్ గొల్లపల్లి మల్లేష్ గౌడ్ హాజరై సందేశాన్ని ఇచ్చారు, ఈ కార్యక్రమంలో యువ చైతన్య యూత్ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు,అలాగే మండల వ్యాప్తంగా సావిత్రిబాయి వేడుకలు ఘనంగా నిర్వహించారు,అలాగే మండలంలోని కొండాపూర్ గ్రామంలో పాఠశాలలో విద్యార్థులతో కలిసి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రభుత్వ ప్లీడర్ కరీంనగర్ కోర్టు జనగామ నరేష్ హాజరై, వారు మాట్లాడుతూ దేశంలో మొదటి మహిళగా ఉపాధ్యాయురాలుగా విద్యను అందించిన చదువుల తల్లి సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి వెల్గటూర్ మండల అధ్యక్షుడు చెన్న కుమారస్వామి, ఉప సర్పంచ్ తనుగుల విజయ్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు లచ్చయ్య రవీందర్ సంపత్ వనిత న్యాయవాదులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.ఎండపల్లి మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే 195 వ జయంతి సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు సముద్రాల హరికృష్ణ ఆధ్వర్యంలో ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎన్నికైన, మండల కేంద్రానికి చెందిన గ్రామ సర్పంచ్ మారం సునీత జలంధర్ రెడ్డి, ఉపసర్పంచ్ దాసరి కళ్యాణి, వార్డ్ సభ్యులు బొంగాని మాధవి ని సన్మానించటంతో పాటు పాఠశాల మహిళా ఉపాధ్యాయ బృందాన్ని శాలువాలతో సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలే ఆశించిన మహిళా సాధికారత నేటితో ఆచరణ సాధ్యమైందని,ఇల్లాలు చదువు ఇంటికెలా వెలుగో, నేటి త్రిమూర్తుల పాలన వల్ల గ్రామం కూడా అన్ని రంగాలుగా అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ మా పాలనా కాలంలో పాఠశాల విద్య ప్రథమ ప్రాధాన్యత అంశమని తెలిపారు. దీనిలో భాగంగా విద్యార్థులు సావిత్రిబాయి పూలే జీవితాన్ని ఉపన్యాస రూపంలో వివరించడం జరిగింది, అదేవిధంగా డ్రాయింగ్, ఉపన్యాస పోటీలు నిర్వహించి వారికి బహుమతులు ఇవ్వడం జరిగింది, అనంతరం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సావిత్రిబాయి పూలే ను ఉద్దేశించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది.



**రాణి లక్ష్మీబాయి ఆత్మ రక్ష ప్రశిక్షణ పథకం ప్రారంభం:**జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ,రాణి లక్ష్మీ బాయి ఆత్మ రక్ష ప్రశిక్షణ పథకం కింద కరాటే శిక్షణ తరగతిని మండల విద్యాధికారి, ప్రధానోపాధ్యాయులు సముద్రాల హరికృష్ణ ఎండపల్లిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికల్లో ఆత్మస్థైర్యాన్ని నింపడానికి, భయం లేకుండా చేయడానికి, ఎలాంటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి కరాటే ఉపయోగపడుతుందని విద్యార్థినిలకు వివరించారు.కరాటే శిక్షకురాలు కె. అఖిలను విద్యార్థినిలకు పరిచయం చేశారు.బాలికలు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు ఆర్ కృష్ణవేణి పాల్గొన్నారు.

# అక్షర విప్లవానికి ఆదిగురువు సావిత్రిబాయి పూలే

## యూత్ కాంగ్రెస్ నాయకులు న్యాత నవీన్ ఘన నివాళి



**కథలాపూర్, జనవరి 3(ప్రజాజ్యోతి):** అక్షర విప్లవానికి ఆదిగురువు సావిత్రిబాయి పూలే అని వేములవాడ యూత్ కాంగ్రెస్ నాయకులు న్యాత నవీన్ అన్నారు. శనివారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మండలంలోని తక్కళ్ళపెల్లిలో సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ.. అవమానాలను ఎదిరించి అక్షర జ్యోతులు వెలిగించిన ధీశాలి సావిత్రిబాయి అని సమాజంలో మహిళా విద్య అనే మాటే వినిపించని చీకటి మయమైన జీవితాల్లో వెలుగులు నింపిన జ్ఞాన దీపం సావిత్రిబాయి పూలే" అని ఆయన కొనియాడారు. విద్యాభివృద్ధికి తాము ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మండలంలో నూతనంగా గెలుపొందిన కాంగ్రెస్ సర్పంచులను ఆయన మర్యాదపూర్వకంగా కలిసి శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాజ గంగారం, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అంబటి రాధాకృష్ణ, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు కశవర్తి వంశీ, ఎన్.ఎస్.యు.ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుల సంతోష్, నాయకులు బైండ్ల నితీష్, అశోక్, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కోరుట్ల పట్టణ యూత్ కాంగ్రెస్ నియామకాలు



**కోరుట్ల,జనవరి 03 ప్రజాజ్యోతి:** కోరుట్ల పట్టణ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ఎండి. మజీద్ అబ్బు, కార్యదర్శిగా ఎండి. జకీర్ ను నియమించారు. ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ భాను, రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు బీరం రాజేష్ ఆదేశాల మేరకు ఈ నియామకాలు జరిగాయని కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెంట ప్రణయ్ తేజ తెలిపారు. నూతనంగా నియమితులైన వారిని మెట్‌పల్లిలోని కొమిరెడ్డి నివాస పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొమిరెడ్డి కరం చంద్ సత్కరించి నియామక పత్రాలు అందజేశారు.

# మద్యం,గంజాయి,డ్రగ్స్ నిర్మూలనకే క్రీడా వేదిక

- సిరికొండ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్
- 30 వేల విన్నర్ ప్రైజ్ ప్రకటించిన కథలాపూర్ ఎస్సై నవీన్
- యువతతో కలిసి గ్రౌండ్ మరమ్మత్తులు పర్యవేక్షించిన ఎస్ఐ
- సిరికొండలో క్రీడల ద్వారా సామాజిక మార్పుకు శ్రీకారం



**కథలాపూర్, జనవరి 03(ప్రజాజ్యోతి):** కథలాపూర్ మండలంలోని సిరికొండ గ్రామంలో మద్యం, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల నిర్మూలనను లక్ష్యంగా చేసుకుని నిర్వహించనున్న సిరికొండ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ గ్రామ యువతలో విశేష ఉత్సాహాన్ని నింపుతోంది. ఈ టోర్నమెంట్‌కు కథలాపూర్ పోలీస్ స్టేషన్ ఎస్.ఐ నవీన్ తన స్వంత డబ్బులతో రూ.30,000/- విన్నర్ ప్రైజ్‌ను ప్రకటించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. క్రీడల ద్వారా యువతను సరైన మార్గంలో నడిపించాలన్న ఉద్దేశంతో ముందుకొచ్చిన ఎస్.ఐ నవీన్ మాటలకే పరిమితం కాకుండా యువకులతో కలిసి క్రికెట్ గ్రౌండ్ మరమ్మత్తు పనులను దగ్గరుండి పరిశీలించారు. గ్రౌండ్ సర్దుబాటు, పిచ్ ఏర్పాట్లు, ఆటగాళ్లకు అనువైన వసతులపై సూచనలు ఇస్తూ స్వయంగా పాల్గొనడం అందరి ప్రశంసలను పొందిది.ఈ సందర్భంగా ఎస్.ఐ నవీన్ మాట్లాడుతూ,యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి క్రీడల్లో రాణిస్తేనే సమాజం ముందుకు సాగుతుంది. పోలీస్ శాఖ ఎప్పుడూ యువతకు అండగా ఉంటుంది అని అన్నారు.గ్రామ యువత, నిర్వాహకులు ఎస్.ఐ నవీన్ కి కృతజ్ఞతలు తెలుపుతూ, ఈ టోర్నమెంట్ సిరికొండలో డ్రగ్‌ఫ్రీ గ్రామంగా మారేందుకు దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో సర్పంచి ముదాం రవి, రామాంజనేయులు, రెహాన్, వెంకటేష్ తదితరులు యువకులు పాల్గొన్నారు.

# మా ఇంటి ఇలవేల్పు కొండగట్టు అంజన్న

- కొండగట్టు లో ఏపి డిప్యుటీ సిఎం పవన్ కళ్యాణ్ పర్యటన
- కొండగట్టులో వాయుపుత్ర సదన్ ధర్మశాల నిర్మాణానికి శంకుస్థాపన
- రూ 35.19 కోట్లతో దీక్ష విరమణ మండపం మరియు 96 గదుల వసతి సముదాయానికి టిటిడి నిధులు
- ఆలయాలో ప్రత్యేక పూజలు నిర్వహించిన డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్





**మల్యాల,జనవరి 03, ప్రజా జ్యోతి:**

మా ఇంటి ఇలవేల్పు కొండగట్టు ఆంజనేయస్వామి అని ఏపీ డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ అన్నారు. శనివారం జగిత్యాల జిల్లాలోని కొండగట్టు ఆంజనేయ స్వామిని ఏపి డిప్యుటీ సిఎం పవన్ కళ్యాణ్ దర్శించుకున్నారు. వీరితో పాటు టిటిడి బోర్డు చైర్మన్ బి.ఆర్ నాయుడు మరియు టి టి డి సభ్యులు పాల్గొన్నారు.మొదట హెలికాప్టర్ ద్వారా జేఎన్టీయూ కు చేరుకున్న పవన్ కళ్యాణ్ కు రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ వయోవృద్ధులు, వికలాంగులు మరియు ట్రాన్స్ జెండర్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఎండోమెంట్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మరియు స్థానిక ప్రజా ప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకోవడానికి వచ్చిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ఆలయ అధికారులు పూర్ణకుంభం తో స్వాగతం పలికి స్వామివారి దర్శనం, అర్చన, ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. స్వామివారిని దర్శించుకున్న పవన్ కళ్యాణ్ టిటిడి సహకారంతో రూ 35.19 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 35.19 కోట్లతో దీక్ష విరమణ మండపం మరియు 96 గదుల వసతి సముదాయానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఏపి డిప్యుటీ సిఎం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ...ఆంజనేయ స్వామి తమ ఇంటి ఇలవేల్పు అని ఆయన దయతోనే తనకు పునర్జన్మ లభించిందని జనసేన అధినేత ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. గతంలో ఆలయ అధికారులు తన దృష్టికి తీసుకు వచ్చిన వెంటనే అభివృద్ధి పనులకు మాట ఇచ్చినట్లు తెలిపారు.కొండగట్టు ఆంజనేయ స్వామి దయతో రెండు తెలుగు రాష్ట్రాలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణ ప్రభుత్వం కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయ మాస్టర్ ప్లాన్ అమలుకు శ్రీకారం చుట్టడం హర్షనీయం అన్నారు. కొండగట్టు గిరి ప్రదక్షణకు మార్గం సుగమం చేసేందుకు అవసరమైతే తానే స్వయంగా కర సేవకుడిని అవుతానని మాట ఇచ్చారు. భవిష్యత్తులో సైతం ఆలయ అభివృద్ధికి తాను అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.కొండగట్టు ఆంజనేయ స్వామికి నిధులు కేటాయించినందుకు ఏపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు కు మరియు టిటిడి కి నా ధన్యవాదాలు అని అన్నారు. కొండగట్టు అంజన్న స్వామి అజ్ఞ వల్లే ...అందుకే టిటిడి వారు అమోదం లభించిందని తెలిపారు. కొండగట్టు అభివృద్ధి కి తెలంగాణ ప్రభుత్వం మాస్టర్ ప్లాన్ రూపోందించడం అభినందనియం అని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఘనంగా స్వాగతం తెలిపిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మరియు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.గిరిప్రదిక్షణ తెలుగు రాష్ట్రాలకి, దేశానికి కూడ రక్ష అని అన్నారు. కొండగట్టు గిరి ప్రదిక్షణ కి అందరం కలిసి కరసేవా చేద్దాం అని తెలిపారు. అలాగే కొండగట్టు ఆలయ అభివృద్ధికి అందరు కలిసి కట్టుగా పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు మరియు తన అభిమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ....ఉత్తర తెలంగాణ పుణ్యక్షేత్రాల్లో ప్రధానమైన కొండగట్టు ఆంజనేయ స్వామి అలయంకు ఏపి ఉప ముఖ్యమంత్రి వచ్చి 35.19 కోట్లతో దీక్ష విరమణ మండపం మరియు 96 గదుల వసతి సముదాయానికి టిటిడి నిధులు అందివ్వడం కృతజ్ఞతలు తెలిపారు. కొండగట్టు ఆంజనేయ స్వామి అలయం అభివృద్ధి చేయడంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా ఉన్నారని తెలిపారు. కొండగట్టు ఆంజనేయ స్వామి అలయంకు వచ్చే దీక్ష విరమణ, దర్శనం కొరకు వచ్చే భక్తుల కొరకు గదుల వసతి సముదాయానికి నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని భవిష్యత్తులో తెలంగాణ ప్రజా ప్రభుత్వం ద్వారా నిధులు కేటాయించి కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయం తిరుమల తిరుపతి దేవస్థానం లాగా అభివృద్ధి చేస్తామని పునరుద్ఘటించారు. 35.19 కోట్లతో దీక్ష విరమణ మండపం మరియు 96 గదుల వసతి సముదాయానికి టిటిడి నిధులు సమకూర్చడానికి తోడ్పడిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.చొప్పదండి ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం మాట్లాడుతూ...కొండగట్టు ఆంజనేయ స్వామి అలయంకు ఏపి డిప్యూటీ సిఎం సహకారంతో 35.19 కోట్లతో దీక్ష విరమణ మండపం మరియు 96 గదుల వసతి సముదాయానికి టిటిడి నిధులు అందివ్వడంపై కృతజ్ఞతలు తెలిపారు.కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయం అభివృద్ధిలో పాలు పంచుకున్న ఏపి డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ కు కొండగట్టు ఆంజనేయ స్వామి ఆశీస్సులు ఉండాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే గా ప్రభుత్వం నుండి నిధులు తెచ్చి మరింత ఆలయం అభివృద్ధి చేయడంలో నా వంతు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీ శాసన మండలి విప్ పిడుగు హరిప్రసాద్, టీటీడీ బోర్డు మెంబర్లు బి.ఆనందసాయి, బి.మహేందర్ రెడ్డి, టీటీడీ ఎల్.ఎ.సీ. చైర్మన్ ఎన్ శంకర్ గౌడ్, ఏపీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాస్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజా గౌడ్ , జిల్లా అధికారులు, ఆలయ ఈ.వో, ఇతర అధికారులు, ఆలయ సిబ్బంది, పోలీసు సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.



## ఆరోగ్య లక్ష్మి భోజనాన్ని గర్భిణీలు సద్వినియోగం చేసుకోవాలి

**ఐసీడీఎస్ సూపర్వైజర్ హైమది బేగం ని**



**కథలాపూర్, జనవరి 3(ప్రజాజ్యోతి):**

ఆరోగ్య లక్ష్మి భోజనాన్ని గర్భిణీలు సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ సూపర్వైజర్ హైమది బేగం అన్నారు. కథలాపూర్ మండలం బొమ్మేన అంగన్వాడీ సెంటర్స్‌లో శనివారం ఆమె ఆరోగ్య లక్ష్మి భోజన కార్యక్రమాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా హైమది బేగం మాట్లాడుతూ.. అంగన్వాడీ సెంటర్స్ అందించే ఒక్కపూట ఆరోగ్య లక్ష్మి భోజనాన్ని ప్రతీ గర్భిణీ, బాలింత తల్లులు అందరూ సద్వినియోగించుకోవాలని తెలిపారు. 7 నెలల నుండి 3 సంవత్సరాలలోపు పిల్లలకు బాలామృతం అందించడం జరుగుతుందన్నారు. 3 సం నుండి 6 సం వరకు పిల్లలకు అంగన్వాడీ సెంటర్స్ ద్వారా ఆహారం, గుడ్లు అందించడం జరుగుతుందని హైమది బేగం పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాలు సమయపాలన పాటించాలని ఆమె సూచించారు. అనంతరం గుడ్లు, బాలామృతాన్ని పంపించేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిందం సుధాకర్, ఉప సర్పంచ్ తిరుపతి రెడ్డి, ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడి టీచర్స్ శ్రీదేవి, ఈశ్వరి లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

### "విజయవాడ కనకదుర్గమ్మ"ను దర్శించుకున్న
## నాయిని భరత్-అఖిల దంపతులు..!

**సంగెం,జనవరి03(ప్రజాజ్యోతి):**

దేశంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ విజయవాడ కనకదుర్గ అమ్మవారిని శనివారం రోజున తెలంగాణ బీసీ ప్రజాసంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు నాయిని భరత్ అఖిల దంపతులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ అధికారులు భరత్ దంపతులకు తీర్థ ప్రసాదాలు అందేశారు.వారి వెంట బిసి రాష్ట్ర నాయకులు ఉన్నారు

## జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయినిలకు ఘన సన్మానం

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 03**

జ్యోతిబాపూలే జతి వేడుకలను పురస్కరించుకొని శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో డిఇఓ రాజేందర్ ఆధ్వర్యంలో మహిళ ఉపాధ్యాయినిలను ఘనంగా సన్మానించారు. గణపురం మండలం నుండి టి రజిత పీఎం శ్రీ మోడల్ స్కూల్ గణపురం, కే సరిత ఫిజికల్ డైరెక్టర్ గణపురం ఉన్నత పాఠశాలల,కు చెందిన ఉపాధ్యాయినిలను శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

## ప్రజా ప్రభుత్వంలోనే అంగన్వాడీ కేంద్రాల బలోపేతం

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 03**

ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అంగన్వాడి కేంద్రాలను బలోపేతం చేస్తుందని ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని గణపురం సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ అన్నారు. శనివారం అంగన్వాడి సూపర్వైజర్ లక్ష్మీ ఆధ్వర్యంలో బీసీ కాలనీ అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం మూడవ నెంబర్ అంగన్వాడీలో వీ హెచ్ ఎన్ డి కార్యక్రమాన్ని సర్పంచ్ రాధిక శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ ను ఘనంగా సన్మానించారు.